


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

## తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :143 | శనివారం సెప్టెంబర్ 12,2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

## కొల్హాపూర్ వెళ్లినా 'మాధురి' బాధ్యత కొనసాగుతుంది: వంతారా



మిగతాది 2లో

జామ్‌నగర్: కొల్హాపూర్‌లో అందరూ 'మహాదేవి'గా పిలుచుకునే మాధురి అనే ఏనుగు పట్ల తమ బాధ్యత మున్ముందు కొనసాగుతుందని వంతారా సంరక్షణ కేంద్రం స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఆదేశాల మేరకు మాధురి తిరిగి కొల్హాపూర్‌కు వెళుతున్న నేపథ్యంలో ఓ ప్రకటన విడుదల చేసింది.



## సీమాంతర ఉగ్రవాదంతో దశాబ్దాలుగా పోరాడుతూనే ఉన్నాం: మోదీ

- 9/11 దాడులకు 25 ఏళ్లు
- మృతులకు మోదీ నివాళి
- ఉగ్రవాదంపై భారత్ పోరాటం
- సీమాంతర ఉగ్రవాదమే ముప్పు
- ఉగ్రవాద రహిత భవిష్యత్తుకు పిలుపు
- 9/11లో దాదాపు 3,000 మంది మృతి

మిగతాది 2లో

## పుతిన్‌కు కానుకగా 'తిరుక్కురళ్'.. ఏమిటిది?



మిగతాది 2లో

- మోదీ--పుతిన్ భేటీ
- పుతిన్‌కు 'తిరుక్కురళ్' కానుక
- రష్యన్ భాషలో తిరుక్కురళ్
- గ్రంథంలో 1330 ద్విపదలు
- నైతికత, పాలనపై బోధనలు
- 2,000--2,500 ఏళ్ల నాటి రచన

# విద్యకే తొలి ప్రాధాన్యం..

## చదువుతోనే తలరాత మారుతది: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: విద్యాశాఖకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యతో పాటు నైపుణ్య శిక్షణకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. విద్య ఒక్కటే మన తలరాతను మార్చగలదని, భవిష్యత్‌లో వెలుగులు తీసుకొచ్చేది విద్యేనని అన్నారు.నెహ్రూ వేసిన పునాదులపైనే ప్రస్తుతం విద్యాసంస్థలు నడుస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రతి గూడెంలో సింగిల్ టీచర్ స్కూల్ ఏర్పడిన పరిస్థితి ఉందని సీఎం అన్నారు. ప్రతి మూడు కిలోమీటర్ల పరిధిలో ప్రాథమిక పాఠశాల ఉండేలా విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.విద్యతో పాటు విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు.

పేజి 2లో ▶



## 22ఏ పొరపాటు కాదు..

### దురుద్దేశంతో చేసిన దుర్మార్గం: హరీశ్‌రావు



మిగతాది 2లో

- 22ఏపై హరీశ్‌రావు ఆగ్రహం
- దురుద్దేశంతోనే 22ఏ: ఆరోపణ
- భూములు నిషేధ జాబితాలోకి
- ప్రజల ఆస్తులు తొలగించాలి
- పొంగులేటి రాజీనామా చేయాలి
- జ్యుడీషియల్ విచారణకు డిమాండ్
- 22ఏ తొలగించే వరకు పోరాటం

## హైదరాబాద్‌లో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఐటీ సంస్థల ఆసక్తి:



హైదరాబాద్: నగరంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఐటీ సంస్థల ఆసక్తి చూపుతున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఐదో రోజు ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు."టైర్-2 సిటీల్లోని ఐటీ టవర్లలో సంస్థల ఏర్పాటుకు ముందుకు రావట్లేదు. జిల్లాలోని ఐటీ టవర్ల సమీపంలో మౌలిక వసతులపై ఆలోచిస్తున్నారు. ఈ ఏడాదిలో 65 జీసీసీలు తీసుకొచ్చాం.

మిగతాది 2లో

## వాట్సప్ మెసేజ్‌లపై ఉన్న శ్రద్ధ.. దస్త్రాలు చూడటంపై లేదా?: చంద్రబాబు



- అధికారులపై చంద్రబాబు ఆగ్రహం
- వాట్సప్‌పై శ్రద్ధ.. ఫైళ్లపై లేదా?
- ఫైళ్ల జాప్యంపై సీఎం సీరియస్
- పెండింగ్ దస్త్రాలపై వివరణ కోరాలి
- 360డిగ్రీ పనితీరు సమీక్ష: హెచ్చరిక
- నిర్ణయాల్లో వేగం పెంచాలని సూచన

మిగతాది 2లో

### అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు..

## అప్రమత్తమైన ప్రభుత్వం



మిగతాది 2లో

## వేడినీళ్ల బకెట్లో కూర్చున్న చిన్నారి మృతి

అభం శుభం తెలియని ఓ చిన్నారి వేడినీళ్ల బకెట్లో కూర్చొని తీవ్రగాయాలపాలైంది.



02

## ఆర్మీ ఆయుధాలను గుంత తీసి పాతిపెట్టిన హవల్దార్..

### వివరాలు వెల్లడించిన డీజీపీ

హైదరాబాద్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.

"ఆగస్టు 31న మద్రాస్ రెజిమెంట్‌లోని బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో ఆయుధాల చోరీ జరిగింది. పిస్టల్స్, మ్యాగజైన్లు, బుల్లెట్స్, బైనాక్యులర్ చోరీ చేశారు.

02





## మత్స్యకారులకు చిక్కిన భారీ పండుగప్ప..!

యానాంలో భారీ పండుగప్ప చేప 20 కేజీల చేప వలకు చిక్కింది వేలంలో రూ.15 వేల ధర

02

## అసెంబ్లీకి వెళ్తుంటే యుద్ధ వాతావరణం సృష్టించారు: సబితా ఇంద్రారెడ్డి

- అసెంబ్లీ వద్ద యుద్ధ వాతావరణం
- మహిళా ఎమ్మెల్యేలపై దాడి: ఆరోపణ
- జుట్టు పట్టుకుని లాగారు: సబిత
- ఎమ్మెల్యేలకు గాయాలు
- ఎన్‌హెచ్‌ఆర్‌సీకి బీఆర్ఎస్ ఫిర్యాదు
- బాధ్యులపై చర్యలకు డిమాండ్



మిగతాది 2లో

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 12,2026

# 22A నిషేధిత భూముల స్కాం

**మాజీ మంత్రి టీఆర్ఎస్ ఎల్పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు**

హైదరాబాద్ సెప్టెంబర్ 11 జన తెలంగాణ

అసిఫాబాద్ జిల్లా నుంచి హైదరాబాద్ వరకు ఎవరి నోట విన్నా 22ఏనే.. అని పేర్కొన్నారు

అన్ని జిల్లాల్లో ఈ సమస్య ఉంది.. ఈ 22ఏ ఏంటి అనేది చెప్పే ప్రయత్నం చేస్తా..

1908లో బ్రిటిష్ గవర్నమెంటులో 22ఏ ప్రకారం నిషేధించే అధికారం ప్రభుత్వానికి ఉంది..

ఇందులో దేవాదాయ, వక్ఫ్, భూదాన్, ప్రభుత్వ, పోరంబోకు, అసైన్డ్ భూములు..

ఇట్ల రకరకాల భూములు.. వీటిని ఎవరూ ఆక్రమించకుండా ఉండడం దీని ఉద్దేశం.. అని తెలిపారు

22ఏ1ఎ గవర్నమెంటు, పోరంబోకు

22ఏ1బి పేదలకు పంచిన అసైన్డ్ భూములు

22ఏ1సి దేవాదాయ, వక్ఫ్

22ఏ1డి సీలింగ్ యాక్ట్ ద్వారా పొంది భూములు.. అని

ఇట్ల ప్రభుత్వ అవసరాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా పెట్టుకున్నం.. అని పేర్కొన్నారు

మరి ఈ రోజు ప్రభుత్వం తన తప్పును కప్పి పుచ్చుకోవడానికి గత ప్రభుత్వం మీద నెట్టేసే ప్రయత్నం చేస్తుంది..

ఒక్కో ఊర్లో కాలనీలకు కాలనీలే 22ఏ కిందికిపోయిన్..

ఒక్కో కాలనీలో 2 వేల ఇండ్లు, 5 వేల ఇండ్లు ఇందులోకి పోయినయ్..

మరి గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు ఇప్పుడెందుకు జరగట్లేదనీ ఆరోపించారు

సూర్యుడు భూమి చుట్టూ తిరిగినట్టు రేవంత్ రెడ్డి ఎంత సేపు భూమి చుట్నూర్తీ తిరుగుతుంటడనీ

కేసీఆర్ గారి పాలన ప్రజలే కేంద్రంగా సాగింది....

ప్రస్తుతం రేవంత్ రెడ్డి భూమే కేంద్రంగా పాలన సాగిస్తున్నడనీ

హెచ్సీయూ భూములు, లగచర్ల భూములు, హిల్ట్ పీ పాలసీ, స్కిల్ యూనివర్సిటీ, పాలిటెక్నిక్ విద్యార్థులు..

ఇట్ల అన్ని నిర్ణయాల వెనక భూమే ఉంది..

ఆయన తెలుసుకోవాల్సింది రాజ్యమంటే భూమి భూమి కాదు.. మనుషులు మనుషు అన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు

కానీ రేవంత్ రెడ్డికి ఈ సోయి లేదు?

తెలంగాణలో భూమిపై హక్కులున్న మనుషులు ఈ ప్రభుత్వం మీద విశ్వాసం కోల్పోతున్నరనీ తెలిపారు

రాత్రికిరాత్రి ఒక్క చిన్న గీతతో ప్రజల భూముల హక్కును తీసేసిందు.. ఆ ఆస్తుల విలువను జీరో చేసిండన్నారు

గతంలో హైడ్రా, ప్రస్తుతం 22ఏ..

ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం.. అని

ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ ప్రభుత్వ విధి..

కానీ ఈ గవర్నమెంటు తెలంగాణ భూములను తన అనుయాయులకు కట్టబెట్టడానికి, అధికారంలోకి వచ్చిందా అని ప్రజలు అనుకుంటున్నరన్నారు

రిటైర్డ్ ఉపాధ్యాయుడు.. భూమి ప్రభుత్వం దృష్టిలో నాలుగు గజాల స్థలమే కావొచ్చు.. అని

కానీ రైతుకు అదే జీవనాధారం.. పేదవాడికి జీవితకాలం పొదుపు.. మధ్య తరగతి వాళ్ల పిల్లల భవిష్యత్తు.. అని

ఒక తండ్రికి కూతరు పెళ్లికి ఆస్తి,, పిల్లల చదువకు భరోసా.. వైద్యం కోసం చివరి ఆధారం ఆస్తి..

కానీ ఇలాంటి వాటిపైన ప్రభుత్వం అనిశ్చితి అనే కత్తి వేలాడదీసిందనీ

భూమిని మార్కెట్ వస్తువులా చూస్తుంది.. కానీ అది ప్రజల హక్కు..

పొంగులేటి, రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారులు.. కానీ మీరు ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నరు.. అని తెలిపారు

భూమి అనేది ప్రజల హక్కు అనే సోయిని మర్చిపోవద్దు.అని లక్షల మంది ప్రజల జీవితాలతో ఆడుకుంటుంది ప్రభుత్వం..

పిల్లల చదువులు, పెళ్లిల్లు ఆగిపోతున్నయ్.. నల్లగొండ జిల్లాలో ఓ పెళ్లి ఇలా ఆగిపోతే ఊరోళ్లంత కలిసి పెళ్లి చేష్రు..

కానీ 22ఏ వల్ల ఆగిపోయిన గుండెలెన్ని, ఎన్ని పెళ్లిల్లు ఆగిపోయినయ్.. ఎంత మందికి వైద్యం అందట్లేదు అనేది గవర్నమెంట్ ఆలోచించాలన్నారు

హెచ్సీయూలో 400 ఎకరాల భూమిని గవర్నమెంటు కబ్జా పెట్టే ప్రయత్నం చేసింది.. విద్యార్థులు పోరాడి కాపాడుకున్నరు..

కానీ ఆ 400 ఎకరాలు బాంబే స్టాక్ ఎక్చేంజ్‌లో కుదవ పెట్టి 9.5 శాతం వడ్డీకి 10 వేల కోట్ల అప్పు.. అని అన్నారు

బ్రోకర్‌కు 200 కోట్ల లంచం..

రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో 8 వేల ఎకరాలను హెచ్ఎండీఏ ద్వారా బాంబే స్టాక్ ఎక్చేంజ్ 10 వేల కోట్ల అప్పు.. అని

ఉర్దూయూనివర్సిటీ భూములను సూట్ పెట్టిర్రు..

అగ్రికల్చర్ చూనివర్సిటీలో 100 ఎకరాలు తీసుకున్నరు..

లగచర్లలో భూములు అల్లుడికి కట్టబెట్టినవ్..

30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములను తనఖా పెట్టి లోన్లు తీసుకురావడానికి స్కిల్ యూనివర్సిటీ.. అని

హిల్ట్ పీ పాలసీలో కూడా అంతే.. ఆ భూములను కొల్లగొట్టడానికి ప్రయత్నం..

హైడ్రా వెనక ఉన్నదీ అదే.. బడా బాబుల ఇండ్లు కనపడవు.. రేవంత్ రెడ్డి తమ్ముడి ఇల్లు కనపడవనీ

మూసీ వెన కూడా అదే ఉంది.. మూసీ వెంట ఎస్టీపీలను పూర్తి చేస్తే అయిపోతది..

3 వేల ఎకరాల రియల్ ఎస్టేట్ వ్యాపారం.. అని

మెట్రో నిర్ణయం 280 ఎకరాల భూమి ఎల్ఎన్టీ నుంచి తీసుకోవాలి

ఇట్ల ఏంచేసినా భూమే.. 22ఏ వెనక కూడా భూమే ఉందన్నారు

తమ్ముడు సోమశేఖర్ రెడ్డి 30శాతం 120 కోట్ల భూమి అడిగిర్రు.... తాతతండ్రుల నుంచి వచ్చిన వారసత్వ సంపదను

ప్రజలు ఓపెన్‌గా 30 పర్సెంట్ గవర్నమెంట్.. అని చెప్తున్నరు..

ఊర్లకు ఊర్లు.. ఇండ్లు, ప్రజల ఆస్తులు, అపార్టుమెంట్లు అన్ని ఇందులో ఫెట్టిర్రు..

రాత్రి నీదైన భూమి, పొద్దున కాద అని



ఆలేరు ఎమ్మెల్యే దగ్గరికి పోతే ఇంట్ల ఉంటున్నవ్ కదా పో అంటున్నడు..

మరి అమ్ముకోవాలంటే ఏంది పరిస్థితి..

సంగారెడ్డిలో ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌కు తాత నుంచి ఆస్తి వచ్చిందనీ పేర్కొన్నారు

ఆ స్థలంలో పాత ఇల్లు కూలకొట్టి బ్యాంకు లోను కోసం పోతే 40 లక్షలు సాంక్షన్ అయ్యింది..

తర్వాత మున్సిపల్ ఆఫీసుకు డిజైన్ అప్రూవ్ చేసుకోవడానికి పోతే నిషేధిత భూమి అన్నరనీ

ఇల్లు లేదిప్పుడు.. రోడ్డున పడ్డడు..

ప్రొటెక్షన్ ఆఫ్ ప్రాపర్టీ రైట్స్ అనేది ప్రభుత్వం కనీసం ధర్మం.. అని తెలిపారు

కానీ రెవెన్యూ మంత్రి, ముఖ్యమంత్రి ప్రజలు పాడైనా పర్వాలేదు మా ఆస్తులు పెరగాలి అనేది కోరుకున్నరని

కేసీఆర్ హామీ ఇవ్వకున్నా రైతు భరోసా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, 24 గంటల విద్యుత్తు, పోడు పట్టాలు ఇట్ల ప్రజల గురించి ఆలోచించే వాడు కేసీఆర్..

అది తేడా కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి..

కొమురం భీం జిల్లా నుంచి మల్లయ్య అనే కుటుంబం వచ్చింది.. ఆయన కేసీఆర్‌కు ఓటేయక తప్పు చేసిన అంటుండనీ తెలిపారు

ఆయనకున్న 9 ఎకాలు ముగ్గురు కొడుకులకు 3 ఎకరాలు చేద్దామనుకుండు కానీ

చేతల పాసుబుక్కున్నా అమ్ముకునే హక్కు లేదు..

లక్షల కుటుంబాల అవస్థ ఇది..

ప్రభుత్వం ఏమంటుంది.. కొత్తగా 22ఏలో పెట్టలేదు.. ధరణి నుంచి ఉన్నవే..

ఇది పచ్చి అబద్ధం.. సారీ చెప్పడం కాదు.. రిజైన్ చేయాలి.. నీకా అర్హత లేదనీ స్పష్టం చేశారు

మరి అప్పుడు రిజిస్ట్రేషన్లే అయినయ్ ఈ 9 నెలల నుంచి సమస్య అని రాష్ట్రమంతా కూస్తుంటే

ఇంకా బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తరా? ఇట్లనే కాలం వెల్లదీస్తరా.. అని పేర్కొన్నారు

కేసీఆర్ వేల మందికి పట్టాలిస్తే ఈ గవర్నమెంటు వాళ్లకు సమస్యలు సృష్టిస్తుండు

ఇదంతా 30 శాతం కమిషన్ కోసమే.. అని

5 ఆగస్టు 2026 మేం కొత్తగా భూముల్ని నిషేధిత జాబితాలో పెట్టలేదు అని పొంగులేటి ట్వీట్..

కానీ 31.09.2025నాడు కొత్త నిషేధిత భూముల్ని గుర్తించమని 33 జిల్లాల కలెక్టర్లకు ఆర్డర్లిచ్చిర్రు.. అని గుర్తు చేశారు

ఆ విషయాన్ని కలెక్టర్లు లెటర్లు రాషిర్రు..

తర్వాత వాళ్లు పంపిన లిస్టును నిషేధిత భూముల జాబితాలో పెట్టింర్రు..

అన్ని జిల్లాల కలెక్టర్లు పంపిన నిషేధిత జాబితాలకు సంబంధించిన లేఖలు అన్ని మీ ముందు ఉంచుతున్నాం.. అని తెలిపారు

ఇందులో ఆసిఫాబాద్ ప్రత్యేకం

ఎందుకంటే సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గంలో 30 వేల ఎకరాలు, పేద రైతులు

వాళ్లకు ఏం తెలుసు ఏ అధికారి దగ్గరకు పోవాలనీ

మంచిర్యాలలో 11 వేల ఎకరాలు ఇట్ల దారుణం..

కలెక్టర్లు ఆధారాలతో సహా నిరూపించినం చీము నెత్తురు ఉంటే పొంగులేటి రాజీనామా చేయాల అని పేర్కొన్నారు

ఇవన్నీ అసెంబ్లీలో పెడితే తలకాయ ఏడపెట్టాల్నో తెలవక మమ్మల్ని సస్పెండ్ చేషిర్రు..

22ఏ అనేది ప్రభుత్వ భూముల కాపాడడానికి

భూభారతి పోర్టల్లో వక్ఫ్ భూముల వివరాలు లేవు.. దేవాదాయ భూములు లేవు.. అసైన్డ్ భూముల వివరాలు లేవు. అని

మరి దేని కోసం మీరు 22ఏ తెచ్చిర్రు..

ధరణిలో ఈ వివరాలన్నీ ఉండె.. అంటే దీని వెనక ఏదో కుట్ర ఉందన్నారు

కానీ ప్రైవేటు భూముల్నిపెట్టిర్రు.. కష్టపడికొనుక్కున్న భూములను పెట్టిర్రు..

కలెక్టర్ల మెడమీద కత్తి పట్టి 15 రోజుల్ల లిస్టు పంపాలని ఒత్తిడి చేయడంతో..

అది సాధ్యం కాక.. ఆ ఒత్తిడి భరించలేక పాత డేట్ల బంజారీహిల్స్, జూబ్లీహిల్స్, నగరంలోని అనేక ప్రాంతాల్లో ప్రభుత్వమే అమ్మిన భూములను

కూడా ఇందులో పెట్టిర్రు.. షేక్ పేట్ లాంటి ఊరికి ఊరినే 22ఏలో పడిందనీ ధ్వజమెత్తారు

పద్ధతిపాడు లేకుండా.. వెరిఫికేషన్ లేదు బాధ్యత లేదు..

దీన్ని చూస్తే ఓ పథకం ప్రకారం వీటిని నిషేధిత జాబితాలో పెట్టినట్లు తెలుస్తుంది..

మేడ్చల్‌లో 100 ఎకరాలు నిషేధిత జాబితాలో.. ఇందులో 5 వేల కుటుంబాలు నివసిస్తున్నయ్.. అని పేర్కొన్నారు

అమీన్పూర్.. 1500 ఎకరాలు 22ఏలో.. అందులో ఇండ్లు, అపార్టుమెంట్లు 50 వేల ఉన్నయ్.. అని

వీళ్లంతా ఆగమైర్రు..

మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్,,

కొమురంభీంలో నేను లేపలేనన్ని అప్లికేషన్లు వచ్చినయ్..

అని 10 వేల దరఖాస్తులు.. అసెంబ్లీలో పొంగులేటి టేబుల్ మీద పెట్టి నిలదీద్దాం అనుకున్నం..

కానీ మమ్మల్ని సస్పెండ్ చేషిర్రు.. అయినా ఇడిషిపెట్టం.. కచ్చితంగా బీఆర్ఎస్ దీని మీద పోరాడతదన్నారు

భూదాన్ 20 ఎకరాలు ఉంటే ఊరిని మొత్తం

కరీంనగర్ రేకుర్తి.. పొన్నం, పొంగులేటి, కేంద్రమంత్రిని కలిసినా తీస్తలేదు అని తెలిపారు

అంటే ప్రభుత్వానికి తెలవక కాదు.. 30శాతం వసూలు చేయాలనేది..

కలెక్టర్ గ్రీవెన్స్2కు రాట్లేదు.. టోల్ ఫ్రీ లేవట్టెటోడే లేదు.. ఎమ్మార్వోను కలవమంటున్నరు.. ప్రజలను ఆడుకుంటున్నరు అని

హౌసింగ్ సొసైటీలకిచ్చిన భూములు 22ఏలో పడ్డయ్..

జూబ్లిహిల్స్ హౌసింగ్ సొసైటీ భూములు కూడా 22ఏ పడ్డయ్.. రేవంత్ రెడ్డి ఇల్లు కూడా అండ్ల పడ్డది..

దాన్ని తెల్లారేసరికి తీసేషిర్రు.. మరి ప్రజల భూముల్ని కూడా అట్ల తీసేయక ఎందుకు ఇబ్బంది పెడుతున్నవ్.. అని మండిపడ్డారు

నువ్ సారీ చెప్పింది.. రేవంత్ రెడ్డికి ప్రజలకు కాదు..

సింఫొనీ కాలనీ.. 4 వేల కుటుంబాలు.. ఆగమాగమైతుంది..

రేవంత్ రెడ్డి చేతగాని తనాన్ని బీఆర్ఎస్ మీద నిందలేసే ప్రయత్నం చేస్తున్నడన్నారు

డిసెంబర్ 2025లో కలెక్టర్ల చేత బలవంతంగా ఈ లిస్టులు తెప్పించుకున్నరు..

అంతర్జాతీయ కార్యదర్శి సంధ్యారావు లాగనే ఇవన్నీ తప్పులు.. అని

12 వేల గజం అమ్మిన భూమి ఇప్పుడు 8 వేలే అయ్యింది. మీరు చేసిన తప్పులకు ప్రజలెందుకు ఇబ్బంది పడాలి..

రిజిస్ట్రేషన్ ఆగడం అంటే జీవితం ఆగడం.. వందల కుటుంబాల ఉపాధి కూడా కోల్పోతున్నరు. అని

పొంగులేటి తప్పు చేసి అధికారుల మీద రుద్దడమేంది?

33 జిల్లాల కలెక్టర్లు ఎందుకు తప్పు చేస్తరు.. తప్పు నీది..

మరెందుకు ఒక్క అధికారి మీద కూడా చర్య తీసుకోలేదన్నారు

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా గవర్నమెంటే తొలగించాలనీ

దీన్ని పబ్లిక్ డొమైన్లో పెట్టాలి..

30 శాతం కమిషన్ మీద జ్యుడిషియల్ విచారణ జరపాలి.

ఎన్నిఎకరాలు పెట్టిర్రు.. ఎన్ని ఆస్తులు పెట్టిర్రు.. పబ్లిక్ డొమైన్లో చెప్పాలి..

ఇమ్మీడియట్‌గా పొంగులేటి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు

దీనికి రేవంత్ రెడ్డికి కూడా సంబంధం ఉంది...

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 4 నెలల కిందనే రేవంత్ రెడ్డికి చెప్పిన యాదాద్రి జిల్లాలలో 40 వేల ఎకరాలు పెట్టినట్లు చెప్పిన అన్నడు..

మరి అప్పటి నుంచి ఎందుకు రివ్యూ చేయలేదనీ వెల్లడించారు

సో ఇద్దరి డైరెక్షన్లో జరిగింది..

22ఏను అడ్డంపెట్టుకుని ఏ రకంగా స్కామ్స్ చేస్తున్నరో కూడా చూడొచ్చు

నాదర్గుల్ స్కాం అలాంటిదే.. దీన్ని బీఆర్ఎస్ బయటపెట్టింది..

రెవెన్యూ మంత్రి కొడుకు హర్షారెడ్డి డైరెక్టర్‌గా ఉన్న కంపెనీకి 373 ఎకరాల భూములను ధారాదత్తం చేసే ప్రయత్నం చేస్తున్నరు..

అంతే కాదు సబితక్క నియోజకవర్గం మహేశ్వరం నుంచి రైతులొచ్చిర్రు.. మా తాత ముత్తాతల నుంచి వస్తున్న భూముల్లోకి పోనీయట్లేదనీ ఆగ్రహం వక్తం చేశారు

అక్కడున్న గుట్టలకు క్షషర్లు పెట్టిర్రు.. ప్రవేటు సైన్యమొచ్చింది.. రేకులు అడ్డంపెడుతున్నరు..

చెరువులు, చెరువుల్లోకి నీళ్లు పోయే కాలువలు ధ్వంసం, గుట్టలు ధ్వంసం అవుతున్నయ్.. అయినా ప్రభుత్వం పట్టించుకోట్లేదు..

ఏక్యూ స్వేయర్ కోహినూర్ గ్రూప్ అగ్రికల్చర్ సీలింగ్ ల్యాండ్‌ను రిజిస్టర్ చేసుకున్నరన్నారు

సీలింగ్ ల్యాండ్‌లో సీలింగ్ డిసైడ్ అయ్యేదాక గవర్నమెంటు ఆధీనంలో ఉండాలి..

కానీ సీలింగ్ డిక్లెయిర్ కాకుండా ఆర్డీవో చేతిలో ఉండాల్సిన భూమి.. అని

క్రిస్టల్ మాన్షన్ డైరెక్టర్.. క్రిస్టల్ మాన్యషన్‌లో హర్షారెడ్డి డైరెక్టర్,,

శిల్పా ఇన్ఫ్రా ఇందులో కూడా డైరెక్టర్ సింగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. హర్షారెడ్డి డైరెక్టర్లు..

అంటే ఇట్ల సీలింగ్ భూములను కూడా కబ్జాచేస్తున్నరనీ వివరించారు

బీఆర్ఎస్ పార్టీ ఈ విషయాన్నీ బయటకు తీసింది.. ఏప్రిల్ 5న ప్రెస్మీట్ పెట్టి..

10న మన ఎమ్మెల్యేలు కలెక్టర్ నారాయణ రెడ్డికి కంప్లైంట్ చేసిర్రు....

దాంతో ఏప్రిల్ 12న బోర్డు తీసేషిర్రు.. కానీ సెప్టెంబరులో మళ్లీ కోహినూర్ బోర్డు వచ్చిందన్నారు

దీని వ్యాల్యూ 10 వేల కోట్ల రూపాయలు..

భూభారతిలో కూడా ఇది గవర్నమెంటు ల్యాండ్ అనేదే ఉంది.. ఫిజికల్‌గ పోతే ప్రైవేటు చేతిలో ఉందనీ

గవర్నమెంటే రిజిస్ట్రేషన్ చేస్తుంది..

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దాన్ని ప్రైవేటు ల్యాండ్ అంటున్నడు..

కానీ ఆర్డీవో మార్చి 17, 2025న సుప్రీం కోర్టులో ఆ ల్యాండ్ గవర్నమెంటుదే అని సుప్రీం కోర్టులో అఫిడవిట్ వేసిండను తెలిపారు

అయినా ఆర్డీవో కానీ, రంగనాథ్ కానీ ఆ భూమి దగ్గరకు పోరు.. దాన్ని హ్యాండోవర్ చేసుకోరు..

పేదల గుడిసెలు కనపడ్డ రంగనాథ్‌కు 10 వేల కోట్ల భూముల్లో జరుగుతున్న ఈ వ్యవహారం ఎందుకు కనపడట్లేదు..

ఇమ్మీడియట్‌గా రంగనాథ్, ఆర్డీవో ఆ భూమిలో నుంచి ప్రైవేటు సైన్యాన్ని తరిమేసి తరతరాల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న, చేపలు పట్టుకుంటున్న రైతులకు ఇవ్వాలన్నారు

ఇదంతా పొంగులేటి అరాచకం.. అనుముల తిరుపతి రెడ్డి కూడా తక్కువేం కాదు..

రేవంత్ రెడ్డి తమ్ముడి విషయం 1967లో లక్ష్మీ నారాయణ లీలాబాయికి, తర్వాత చెట్టిలింగంకు అమ్మేషిర్రు.. నుంచి 1985 వరకు ఇద్దరి చేతులు మారిందనీ గుర్తు చేశారు

పసుమాములు, విలేజ్ అబ్దుల్లాపూర్ మెట్ మండలం..

కానీ 1967లో అమ్మిన వ్యక్తి మనుమడిని పట్టుకుని సేల్ డీడ్ చేసుకున్నడు తిరుపతి రెడ్డి.. అని

దీని మీద బీఆర్ఎస్ గవర్నమెంటు ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా కోర్టులో ఓడిపోయిర్రు..

నాలా కన్వర్షన్లు, పట్టా పాసుపుస్తకాల కోసం పోయినా

కానీ కాంగ్రెస్ గవర్నమెంటు వచ్చిన 5 నెలల్లో ఆ భూమికి పాస్ బుస్కులొచ్చినయ్ నాలా కన్వర్షన్2కు అప్లై చేషిర్రు..

## తెలంగాణ సాయుధ పోరాట అమరుల స్ఫూర్తితో ఉద్యమాలకు పునరంకితమవుదాం

హైదరాబాద్ సెప్టెంబర్ 11 జన తెలంగాణ

హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యనియన్‌లో 1948 సెప్టెంబర్ 17న విలీనమైనమైన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ప్రభుత్వాన్ని కోరింది. హైదరాబాద్ సంస్థానంలో నిజాం నిరంకుశ పాలనను అంతంచేసి భారతదేశంలో విలీనం జరగాలంటే సాయుధ పోరాటమే తప్ప మరో మార్గం లేదని ఆంధ్రమహాసభ “కమ?యనిస్టు పార్టీ” నిర్ణయించి 1947 సెప్టెంబర్ 11న ఆంధ్ర మహాసభ అధ్యక్షులు రావినారాయణ రెడ్డి, భారత కమ?యనిస్టు పార్టీ కార్యదర్శి బద్దం ఎల్లా రెడ్డి, హైదరాబాద్ ట్రేడ్ యనియన్ అధ్యక్షులు మక్దూం మొహియుద్దీన్‌లు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వ ఇండియన్ యనియన్ సైన్యాలు, రెండవైపు కమ?యనిస్టు దళాలు నిజాం రాచరిక వ్యవస్థకు అండగా ఉంటున్న దొరలు, భూస్వాముల, జాగీర్దార్ల, జమీందార్ల అక్రమాలపై ఉద్యమించి వారి ఆధీనంలో ఉన్న లక్షలాది ఎకరాలను స్వాధీనం చేసుకొని వేలాది గ్రామాలను విముక్తి చేయటం జరిగింది. ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది యువకిశోరాలైన కమ?యనిస్టులు బలిదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించటం జరుగుతుంది. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రోజైన సెప్టెంబర్ 11న తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు భవనంలో అమర వీరుల స్థూపం వద్ద సిపిఐ జాతీయ నాయకులు కె.నారాయణ జెండాను ఆవిష్కరించి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి, తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన నేత రావినారాయణ రెడ్డి విగ్రహానికి పూలమావేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అరుణాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అమరవీరుల స్మారకట్రస్టు అధ్యక్షులు చాడ వెంకట రెడ్డి అధ్యక్షత వహించగా ట్రస్టు కార్యదర్శి కందిమళ్ళ ప్రతాపరెడ్డి అతిథులను వేదికపైకి ఆహ్వానించి చారిత్రక సాయుధ రైతాంగ పోరాట ప్రాధాన్యతను వివరించారు. విశ్రాంత చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రకుమార్, విప్లవ సినీ దర్శకులు ఆర్.నారాయణమర్తి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే, సినీ నిర్మాత, నటుడు మాదాల రవి, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి తదితరులు తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యం సాధించిన విజయాలను వివరించారు. సాయుధ పోరాట నేపథ్యంలోనే దేశంలో భూసంస్కరణల అమలు, దున్నేవానికే భూమి, సామాజిక న్యాయం ప్రభుత్వ ఎజెండాలోకి వచ్చింది. స్వాతంత్ర్య అనంతరం కమ?యనిస్టుల యొక్క ఉద్యమాలు, పోరాటాల ఫలితంగానే రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, ప్రభుత్వరంగ పరిశ్రమలను అభివృద్ధి కోసం కృషి చేయటం జరిగింది. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఆరఎసఎస్ ఒత్తిడితో రాజ్యాంగాన్ని మార్చేందుకు కుటిలయత్నాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తుంది. ప్రభుత్వ పాలనలో అవినీతి, నిరుద్యోగం, అధిక ధరలు పెరుగుతున్నాయని, రామమందిరం పేరుతో వేల కోట్ల రూపాయలు వసూలు చేసి దుర్వినియోగం జరిగిందని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. ప్రస్తుత దశలో ప్రత్యామ్నాయం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. దేశంలో నీతికోసం, ప్రజాస్వామ్యం కోసం నిలబడేవారందరు ఐక్యం కావాలి. వామపక్ష లౌకికవాదులందరు ఐక్యమై ఐక్య ఉద్యమాలు చేపట్టాలి. హిందూ ముస్లిం, సెక్యూలర్ ప్రజాస్వామిక వాదులందరు ఒకే వేదికపై వచ్చి ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉజ్జిని రత్నాకర్ రావు, బొమ్మగాని ప్రభాకర్, సోలిపేట వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొనగా ట్రస్టు కోశాధికారి రావి ప్రతిభా రెడ్డి వందన సమర్పణ చేశారు.

## 2.10 కేజీల గంజాయి పట్టివేత..

**కారులో గంజాయి అమ్ముతున్న మహిళ అరెస్ట్...**



హైదరాబాద్ సెప్టెంబర్ 11 జన తెలంగాణ

దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సీతారాం బాగ్ రోడ్ లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ హెచ్ఓ, స్టేషన్ సీఐలు సిబ్బంది కలిసి మంగురు బస్తిలో కారులో గంజాయి పాకెట్లను అమ్మకాలు జరుపుతున్న మహిళను అరెస్ట్ చేశారు. 2.10 కేజీల గంజాయి ప్యాకెట్లతో పాటు కారును కూడా స్వాధీనం చేసుకున్నట్లు దూల్పేట్ ఎస్ హెచ్ ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రవీణ్ కుమార్ తో పాటు విప్లవ రెడ్డి, వెంకన్న సిఐలు జనార్ధన్, సాబీర్ హెడ్ కానిస్టేబుల్ ఈ దాడిలో పాల్గొన్నారు. ఈ కేసులో కే.రాజేశ్వరి అనే మహిళను అరెస్ట్ చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఝుంఝుఅ లాల్, రాం లాల్, లకన్ లాల్ కు సంబంధం ఉండడంతో వీరుపై కూడా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## 1 కేజీ గంజాయి పట్టివేత..



హైదరాబాద్ సెప్టెంబర్ 11 జన తెలంగాణ

కూకట్పల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అంజయ్య నగర్ లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ ఏ టీం సీఐ రమేష్ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కుదినేత సోని అనే మహిళ వద్ద ఒక కేజీ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

ఆమెపై కేసు నమోదు చేశారు.

గంజాయి పట్టుకున్న కేసులో సీఐతోపాటు ఎస్సై మధు, హెడ్ కానిస్టేబుల్ సంతోష్ ప్రసాద్, కానిస్టేబుళ్లు రవి, రాహుల్, రాజేశ్వరి, ఖలీద్ ఉన్నారు. నిందితురాలని, గంజాయిని కూకట్పల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ రమేష్ తెలిపారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 12,2026

# దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి

==================================

**వర్షం లేని రోజుల్లో నాలాల్లో మురుగునీటి ప్రవాహం లేకుండా కార్యాచరణ**

**ప్రైవేట్ ఎస్టీపీల పనితీరు, నీటి విడుదలపై సమగ్ర పరిశీలన**

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ట్రంక్ మెయిన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**దుర్గం చెరువును సందర్శించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి**



హైదరాబాద్ సెప్టెంబర్ 11 జన తెలంగాణ

హైదరాబాద్ నగరానికి ప్రతిష్ఠాత్మకమైన దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన దుర్గం చెరువును సందర్శించి, చెరువులోకి చేరుతున్న నాలాలు, మురుగునీటి ప్రవాహాలు, ఎస్టీపీలు, వర్షపు నీటి కాలువలు, మురుగునీటి మళ్లింపు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించి చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.దుర్గం చెరువులోకి ఏ మార్గం ద్వారా ఎంత నీరు వస్తోంది, అందులో మురుగునీరు ఎంత, శుద్ధి చేసిన నీరు ఎంత, వర్షపు నీరు ఎంత అనే వివరాలను పక్కాగా గుర్తించాలని ఎండీ ఆదేశించారు. వర్షం లేని రోజుల్లో నాలాల్లో మురుగునీటి ప్రవాహం లేకుండా చేయడమే లక్ష్యంగా, వచ్చే మురుగునీటిని పూర్తిగా అడ్డుకుని ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా ఎస్టీపీకి తరలించే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు.నాలాల ప్రారంభ స్థానం నుంచి చెరువు వరకు అన్ని ప్రవాహ మార్గాలను గుర్తించి ఒకటి రెండు రోజుల్లో సమగ్ర ప్రవాహ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న పైప్‌లైన్ల సామర్థ్యం, ప్రవాహ స్థాయిలు, గ్రావిటీ ద్వారా నీటి ప్రవాహం, ఎస్టీపీల సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి అవసరమైన చోట కొత్త మురుగునీటి లైన్లు, ట్రంక్ మెయిన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ప్రస్తుత అవసరాలతో పాటు 2047 నాటికి పెరిగే మురుగునీటి పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలన్నారు.దుర్గం చెరువు పరివాహక ప్రాంతంలోని హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, ఎత్తైన భవనాలు, నివాస సముదాయాలు తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ ఎస్టీపీలపై సమగ్ర సర్వే చేపట్టాలని ఎండీ ఆదేశించారు. ఆయా భవనాల్లో ఎంత మురుగునీరు ఉత్పత్తి అవుతోంది, ఎస్టీపీ సామర్థ్యం ఎంత, వాస్తవంగా ఎంత నీటిని శుద్ధి చేస్తున్నారు, శుద్ధి చేసిన నీటిని ఎక్కడ వినియోగిస్తున్నారు, మిగిలిన నీటిని ఎక్కడ విడుదల చేస్తున్నారనే వివరాలను సేకరించాలన్నారు. వర్షపు నీటి కాలువల్లోకి మురుగునీరు చేరుతోందా అనే అంశాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు.ప్రైవేట్ ఎస్టీపీల నుంచి విడుదలయ్యే నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రవాహాన్ని కొలిచే మీటర్లు ఏర్పాటు చేసి, శుద్ధి చేసిన నీరు మాత్రమే బయటకు విడుదలవుతోందని నిర్ధారించాలని చెప్పారు. మురుగునీటి వ్యవస్థ, వర్షపు నీటి వ్యవస్థలను పూర్తిగా వేరు చేసి, అవసరమైతే ప్రత్యేక మురుగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసి ప్రధాన ట్రంక్ మెయిన్‌కు అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు.వర్షాల సమయంలో నాలాల ద్వారా చెరువులోకి వచ్చే తేలియాడే చెత్త, ప్లాస్టిక్ తదితర వ్యర్థాల కారణంగా దుర్వాసన ఏర్పడే అవకాశాన్ని అధికారులు ఎండీకి వివరించారు. దీనిపై స్పందించిన ఆయన, సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించడం కాకుండా చెత్త, మురుగునీరు ఎక్కడి నుంచి వస్తున్నాయో మూలస్థాయిలో గుర్తించి అక్కడే అడ్డుకునే చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రస్తుతం చేపడుతున్న పూడికతీత, పైప్‌లైన్ అనుసంధానం, మురుగునీటి మళ్లింపు పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్టీపీ పనిచేయని సందర్భాల్లో లేదా ప్రవేశ మార్గాల్లో అడ్డంకులు ఏర్పడినప్పుడు మురుగునీరు తిరిగి కాలనీల వైపు వెళ్లకుండా ప్రత్యామ్నాయ మళ్లింపు వ్యవస్థ ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు.ఇప్పటికే ఉన్న ఎస్టీపీల సామర్థ్యాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అదనపు స్థలం లేదా భారీ నిర్మాణాలు అవసరం లేకుండా పెంచే అవకాశాలను అధ్యయనం చేయాలని ఎండీ సూచించారు. ప్రస్తుత, భవిష్యత్ మురుగునీటి పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకుని ఎస్టీపీ సామర్థ్య పెంపునకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.దుర్గం చెరువు హైదరాబాద్‌కు ప్రతిష్ఠాత్మకమైన ప్రాంతం. నిధుల కంటే శాశ్వత పరిష్కారమే ముఖ్యం. వర్షం లేని సమయంలో నాలాల్లో మురుగునీరు ప్రవహించకుండా, మొత్తం మురుగునీటిని శు ద్ధి కేంద్రాలకు తరలించే సమగ్ర వ్యవస్థను రూపొందించాలి. చెరువులోకి మురుగునీరు చేరకుండా మూలస్థాయి నుంచి చివరి వరకు పక్కా కార్యాచరణ ఉండాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.

**చెరువుల జల సమతుల్యతకు శుద్ధి చేసిన నీటిని మళ్లించాలి:**

ఎస్టీపీల్లో శుద్ధి చేసిన మురుగునీటిని వృథాగా పోనివ్వకుండా, సమీప చెరువులకు మళ్లించి వాటిలో సహజ జలచక్రం, నీటి సమతుల్యతను కాపాడేలా చర్యలు చేపట్టాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్టీపీల వారీగా అందుబాటులో ఉన్న శుద్ధి చేసిన నీటి పరిమాణం, సమీప చెరువుల అవసరాలను అంచనా వేసి, అవసరమైన పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థలు, ఇతర మౌలిక వసతులతో చెరువుల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.ఈ ప్రక్రియలో హైడ్రా, సీఏంసీ, హెచ్ఎండీఏ, నీటిపారుదల శాఖలతో పాటు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో భూసంబంధ అనుమతులు, పైప్‌లైన్ మార్గాలు, నాలాలు, నీటి ప్రవాహ మార్గాలకు సంబంధించిన అంశాలను ముందుగానే పరిష్కరించాలని స్పష్టం చేశారు. సాంకేతికంగా, ఆర్థికంగా సాధ్యమైన ప్రతిపాదనలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ఈడీ సంతోష్, ఎస్టీపీ సీజీఎం పద్మజ, జీఎం హరిశంకర్ సంబంధిన అధికారులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ అమరవీరుల సేవలు చిరస్మరణీయం..

**డీజీపీ సి. వి ఆనంద్**

**- అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో 23 మంది అటవీ సిబ్బంది ప్రాణత్యాగం: డిజిపి సి. వి ఆనంద్**

**- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి జూపల్లి**

**- అటవీ భూముల ఆక్రమణలను అడ్డుకునేందుకు కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో పనిచేయాలి**

– అటవీ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాలి

హైదరాబాద్, సెప్టెంబర్11: జన తెలంగాణ

సహజ వనరులు, అటవీ సంపద, వన్యప్రాణుల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన అటవీశాఖ సిబ్బంది సేవలు చిరస్మరణీయమని డిజిపి సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. అటవీ శాఖ పోలీసు అమరవీరుల దినోత్సవం (సెప్టెంబర్ 11న) సందర్భంగా శుక్రవారం నెహ్రూ జూలాజికల్ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

**అక్రమ కలప రవాణా, వన్యప్రాణుల వేటను అడ్డుకునే క్రమంలో ప్రాణాలకు ముప్పు.. మంత్రి జూపల్లి కృష్ణారావు**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అటవీ సిబ్బంది ఆయుధాలు ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు.ఎక్సైజ్ శాఖ తరఫున డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని జూపల్లి తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తున్నామని, అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటున్నామ న్నారు. అడవుల నరికివేత, అటవీ విస్తీర్ణం తగ్గిపోవడం గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణాల్లో ఒకటని మంత్రి పేర్కొన్నారు. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులను పర్యాటకంగా ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు.



**ప్రాణాలకు తెగించి విధులు : వినయ్‌కుమార్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్**

అటవీ సిబ్బంది విధులు అత్యంత ప్రమాదకరమైనవని ఫారెస్ట్ చీఫ్ వినయ్‌కుమార్ అన్నారు. పెట్రోలింగ్ సమయంలో అక్రమ కలప రవాణాదారులు, వన్యప్రాణుల వేటగాళ్లు, ఇతర దుండగుల నుంచి సిబ్బందికి ప్రమాదం పొంచి ఉంటుందని తెలిపారు. అర్ధరాత్రి వేళల్లో వేటగాళ్లను పట్టుకునే క్రమంలోనూ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

**23 మంది అటవీ సిబ్బంది ప్రాణత్యాగం: డిజిపి**

ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... ప్రతి ఏడాది సెప్టెంబర్ 11న అటవీ అమరవీరుల దినోత్సవాన్ని రాజస్థాన్‌లోని ఖేజర్లీ ప్రాంతంలో చెట్లను, పర్యావరణాన్ని కాపాడేందుకు1730 సంవత్సరం లో 363 మంది విష్ణోయి తెగ ప్రజలు ప్రాణత్యాగం చేసిన ఘటనకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోలీసుశాఖలో అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించినట్లుగానే.. అటవీశాఖ సిబ్బంది త్యాగాలను స్మరించుకునేందుకు ఈ రోజు ప్రత్యేకమని, ఇది భావోద్వేగంతో కూడిన రోజన్నారు.వన్యప్రాణులు, అడవుల సంరక్షణలో 23 మంది అటవీశాఖ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని డీజీపీ తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 11న పాల్వంచలో ఎఫ్‌బీవో బానోతు నవీన్ వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులో చిక్కుకుని అటవీ, వన్య ప్రాణుల పరిరక్షణలో ప్రాణ త్యాగం నవీన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**చిన్ననాటి నుంచే అటవీశాఖతో అనుబంధం**

అటవీశాఖతో తనకు ఉన్న అనుబంధాన్ని డీజీపీ గుర్తు చేసుకున్నారు. తన తండ్రి 1953లో అటవీశాఖలో రేంజ్ ఆఫీసర్‌గా చేరి 35 ఏళ్లపాటు సేవలందించి 1988లో డీఎఫ్ఓగా పదవీ విరమణ చేశారని తెలిపారు. నక్సల్స్ ప్రభావం ఉన్న రోజుల్లో తన తండ్రి అటవీ శాఖలో పనిచేసేవారని, దీంతో ఫారెస్ట్ సిబ్బందితో అనుబంధం ఉంది అన్నారు. ఆ తర్వాత 1996లో బెల్లంపల్లిలో అదనపు ఎస్పీగా పనిచేస్తున్న సమయంలో తల్లిదండ్రులతో కలిసి చెన్నూరు చెక్‌పోస్ట్‌కు వెళ్లిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. దట్టమైన అడవులు పూర్తిగా కనుమరుగవడాన్ని చూసి తన తల్లిదండ్రుల కళ్లలో నీళ్లు తిరిగాయని తెలిపారు.

**పర్యావరణ సమతుల్యతను కాపాడాలి**

అడవులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డీజీపీ పేర్కొంటూ... మానవ తప్పిదాల కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. హిమాలయాల్లో చోటుచేసుకుంటున్న ప్రకృతి విపత్తులు, యూరప్‌లోని అడవుల్లో సంభవిస్తున్న అగ్నిప్రమాదాలు పర్యావరణ మార్పుల తీవ్రతను తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అటవీ భూముల ఆక్రమణలను అడ్డుకుని అడవులను పరిరక్షించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మిగిలి ఉన్న చిన్నచిన్న అటవీ ప్రాంతాలను కూడా భవిష్యత్ తరాల కోసం కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.

**అటవీ సిబ్బందికి ఆయుధాలు**

గతంలో నక్సల్స్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించే సమయంలో అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉండేవి కావని డీజీపీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అటవీశాఖ సిబ్బందికి అవసరమైన ఆయుధాలు అందిస్తే వారు మరింత సమర్థంగా విధులు నిర్వర్తించగలరని అన్నారు. పోలీసుశాఖ తరఫున అటవీశాఖకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైరా శాసనసభ సభ్యులు రాందాస్ నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్‌కుమార్,టీజీఎఫ్‌డీసీ వైస్ చైర్మన్, ఎండీ సునీత ఎం. భగవత్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, సెక్రటరీ ప్రియాంక వర్గీస్, పోలీసు, అటవీ శాఖ అధికారులు, అమరవీరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# AIతో ఫోన్ కాల్స్‌పై నిఘా.. ఆంథ్రోపిక్ నివేదికలో వెల్లడి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఱూ×) వినియోగం అడ్డదారులు తొక్కుతోంది. ఏఐ టూల్స్ ఎలా దుర్వినియోగం అవుతున్నదీ ఒక్కో ఉదంతం బయటకొస్తోంది. యెమెన్‌లోని హూతీలు క్షిపణుల అభివృద్ధికి క్లాడ్ ఏఐని వినియోగించినట్లు బయటపడగా.. తాజాగా మరో వ్యవహారం వెలుగు చూసింది. దేశ పౌరులపై నిఘాకూ ఈ టూల్‌ను వినియోగించినట్లు ఆంథ్రోపిక్ (ఱూత్‌ష్ట్రతీశీజూఱఎ) బయటపెట్టింది. ఈ మేరకు 'డిటెక్టింగ్ అండ్ కౌంటరింగ్ మిస్ యూజ్ ఆఫ్ ఏఐ' పేరిట ఓ నివేదికను తాజాగా విడుదల చేసిందిమాలి జాతీయ భద్రతా సంస్థల కోసం పనిచేస్తున్న ఒక కన్సల్టెంట్ సంస్థ క్లాడ్ ఏఐని ఎలా దుర్వినియోగం చేసిందీ ఆంథ్రోపిక్ తన నివేదికలో బయటపెట్టింది. దేశవ్యాప్తంగా ఉన్న మొబైల్ ఆపరేటర్ల కాల్స్, మెసేజ్‌లను ట్రాక్ చేయడానికి క్లాడ్ ఏఐ టూల్‌ను వినియోగించినట్లు తెలిపింది. ఈ ఏడాది జనవరి– జులై మధ్య తమ టూల్‌ను దుర్వినియోగం చేసినట్లు నివేదిక పేర్కొంది. క్లాడ్ ఏఐకి నేరుగా కాల్స్, మెసేజ్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం లేనప్పటికీ.. ఈ ఏఐ టూల్‌ను ఉపయోగించి అందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సదరు కన్సల్టెంట్ సంస్థ అభివృద్ధి చేసినట్లు తెలిపింది. అంటే నిఘా వ్యవస్థ అభివృద్ధికి ఏఐని వినియోగించారని పేర్కొంది. అంతేకాదు.. వ్యక్తుల లొకేషన్లు, డెమోగ్రాఫిక్ వివరాలు, రాజకీయ అభిప్రాయాలు వంటి వివరాలతో ప్రొఫైల్స్ తయారు చేయడానికి కూడా తమ క్లాడ్ ఏఐ టూల్‌ను వాడినట్లు ఆంథ్రోపిక్ తన నివేదికలో పేర్కొంది. చైనాలో సామాజిక మాధ్యమాల్లోని కంటెంట్, వార్తల వడపోతకూ క్లాడ్‌ను వినియోగించగా.. ఇరాన్‌కు చెందిన ప్రభుత్వవర్గాలు క్లాడ్‌ను నిఘా సంబంధిత పనులకు కోసం వినియోగించినట్లు గుర్తించింది. తమ యూసేజ్ పాలసీకి విరుద్ధంగా పౌర హక్కులు, నిఘాకు ఏఐ టూల్‌ను

## తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి -




**పల్లా వెంకట్‌రెడ్డి డిమాండ్**

**తెలంగాణ ప్రజలకు అత్యంత పవిత్రమైన రోజు సెప్టెంబర్ 11- కూనంనేని సాంబశివరావు**

**సాయుధ పోరాటం హిందూ-ముస్లింల తగాదా కాదు - ఈ.టి. నరసింహా..**

**సాయుధ పోరాటం మట్టి మనుషుల చరిత్ర - నెల్లికంటి సత్యం**

**హైదరాబాద్‌లో కథం తొక్కిన ఎర్ర కవాతు**

హైదరాబాద్ సెప్టెంబర్ 11 జన తెలంగాణ

తెలంగాణ రాష్టం విముక్తి పొందిన సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలను నిర్వహించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైయ్యాయి. హైదరాబాద్, ట్యాంక్ బండ్ పై ఉన్న తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మఖ్దూంమొహియుద్దీన్ విగ్రహానికి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ తదితరులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి యాత్ర పేరుతో భారీ రెడ్ షర్ట్ వాలంటీర్ల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా నిజాం పాలనలోనే మగ్గుతున్న తెలంగాణ విముక్తి కోసం 1947 సెప్టెంబర్ 11న భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్‌లు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల పోరాటంతో 10 వేల గ్రామాలు విముక్తమై, 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ జరిగిందన్నారు. కమ్యూనిస్టుల చేతికి అధికారం వెళ్తుందనే భయంతోనే నిజాం నవాబు భారత ప్రభుత్వానికి లొంగిపోయారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎలాంటి చరిత్ర లేని బిజెపి నాయకులు, దీనిని హిందూ–ముస్లింల మధ్య వివాదంగా మార్చి చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. షేక్ బంధగి, షోయబుల్లా ఖాన్, మఖ్దూం మొహియుద్దీన్ వంటి ఎందరో ముస్లిం వీరులు నిజాం నిరంకుశత్వానికి, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించారని స్పష్టం చేశారు.కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఎంఐఎం, ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయం కోసమే సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని పల్లా వెంకటరెడ్డి ఆరోపించారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కాంగ్రెస్ పార్టీ పరంగానే ఈ దినోత్సవాన్ని జరుపుతోందే తప్ప, అధికారికంగా నిర్వహించడానికి నిరాకరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని నిజాం పాలిత ప్రాంతాల్లో ఈ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని (సెప్టెంబర్ 17) ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తేనే బిజెపి వక్రీకరణలకు అడ్డుకట్ట పడుతుందని, సిఎం రేవంత్ రెడ్డి ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**తెలంగాణ ప్రజలకు అత్యంత పవిత్రమైన రోజు సెప్టెంబర్ 11 - కూనంనేని సాంబశివరావు**

తెలంగాణ ప్రజలకు అత్యంత పవిత్రమైన రోజు సెప్టెంబర్ 11 అని, నిజాం నవాబు కబంధ హస్తాల నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసి భారతదేశంలో విలీనం చేయాలనే డిమాండ్‌తో కమ్యూనిస్ట్ పెద్దలు సాయుధ పోరాటానికి శ్రీకారం చుట్టిన చారిత్రాత్మక దినమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, 1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టులు ఇచ్చిన సాయుధ పోరాట పిలుపు ఫలితంగానే 1948 సెప్టెంబర్ 17న నిజాం లొంగిపోయాడని కూనంనేని గుర్తుచేశారు. నిజాం లొంగిపోయిన తర్వాత కూడా దొరలు, భూస్వాములు మళ్లీ పేదల భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడంతో 1951 వరకు కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. ఈ పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాల పునాదులపైనే 1952 ఎన్నికల్లో తెలంగాణ, ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో కమ్యూనిస్ట్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి ప్రజాదరణ పొందిందని వివరించారు.ప్రభుత్వాలు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధుల పేర్లను వాడుకుంటున్నాయే తప్ప, ఆ పోరాటానికి నాయకత్వం వహించిన సిపిఐ,ఎర్రజెండా పేర్లను చెప్పకపోవడం దారుణమని కూనంనేని విమర్శించారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, పుచ్చలపల్లి సుందరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ వంటి నాయకుల చరిత్రను, వారసత్వాన్ని హైజాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 17ను ' ప్రభుత్వం గౌరవప్రదంగా, అధికారికంగా నిర్వహించాలని, తెలంగాణ పాఠ్యాంశాల్లో సాయుధ పోరాట నిజమైన చరిత్రను, కమ్యూనిస్టుల త్యాగాలను చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సాయుధ పోరాట అమరవీరుల స్మారకార్థం వారి విగ్రహాలతో కూడిన ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఒకనాడు విభేదించిన ఇతర ఎమ్ఎల్ పార్టీల నేతలు కూడా ఇవాళ సీపీఐని 'తల్లి పార్టీ'గా పేర్కొంటూ కమ్యూనిస్టులందరూ కలవాలని కోరుతున్నారని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో నిరుపేదల భూములు, నివాస స్థలాల కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. పార్టీలోని యువనాయకులు, శ్రేణులు బాగా చదువుకొని, సిద్ధాంత అవగాహన పెంచుకొని ప్రజా ఉద్యమాల్లో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు.

**సాయుధ పోరాటం హిందూ-ముస్లింల తగాదా కాదు - ఈ.టి. నరసింహా**

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను కొందరు కావాలనే హిందూ–ముస్లింల నడుమ జరిగిన వివాదంగా వక్రీకరిస్తున్నారని, ఇది కేవలం భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా నిరుపేదలు చేసిన పోరాటమని ఈ.టి. నరసింహ స్పష్టం చేశారు. నిజాంను, రజాకార్లను ఎదిరించిన వారిలో ముస్లిం యోధులు ఎందరో ఉన్నారన్నారు. నిజాం, కాసిం రజ్వీలతో పాటు రజాకార్లకు అండగా విస్నూరు రామచంద్రారెడ్డి వంటి హిందూ భూస్వాములు ఉన్నారని, అదే సమయంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన పక్షంలో రావి నారాయణరెడ్డి, బద్ధం ఎల్లారెడ్డిలతో పాటు మఖ్దూం మొహియుద్దీన్ వంటి ముస్లిం నాయకులున్నారని తెలిపారు. నిరంకుశత్వానికి, రజాకార్ల అరాచకాలకు మతం లేదని, అది కేవలం పన్నులు, భూస్వామ్య దోపిడీపై సాగిన పోరాటమని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17 తర్వాత తెలంగాణకు నిజమైన విముక్తి లభించలేదని నరసింహ పేర్కొన్నారు. ఎందుకంటే నిరంకుశ రాజైన నిజాంను కానీ, కాసిం రజ్వీని కానీ జైల్లో పెట్టలేదని, ఒప్పందం ద్వారా కాసిం రజ్వీని పాకిస్తాన్‌కు పంపించారని గుర్తుచేశారు. ఆనాటి కేంద్ర ప్రభుత్వం సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో నిజాంను తెలంగాణకు 'రాజ్ ప్రముఖ్' (గవర్నర్ హోదా) చేసి, సైన్యాన్ని ఆయనకే అప్పగించారని విమర్శించారు. అందుకే కమ్యూనిస్టులు 1951 వరకు సాయుధ పోరాటాన్ని కొనసాగించాల్సి వచ్చిందన్నారు.ఆనాడు సాయుధ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన సీపీఐ, గత 70 ఏళ్ల కాలంలో అదే వారోత్సవ స్ఫూర్తితో మరో 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు.


సాయుధ పోరాటం మట్టి మనుషుల చరిత్ర - నెల్లికంటి సత్యం

తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే ఎంతో విశిష్టమైనదని, అన్నారు.

'అయ్యా నీ బాన్చ్చన్" దొర అని పడికాపులు కాచిన ప్రజలను చైతన్యపరచి, భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం సాయుధ సమరంలోకి నడిపించిన చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఉందన్నారు. 4,500 మంది అమరవీరుల ప్రాణత్యాగంతో తెలంగాణ నేల తడిసిపోయిందని తెలిపారు. దొరల గడీలకు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా యావత్ తెలంగాణ ప్రజానీకం ఉవ్వెత్తున లేచి పోరాడటంతోనే 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని, దొరల గడీలన్నీ ఖాళీ అయ్యాయని గుర్తుచేశారు. ఆనాడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ కుట్రల వల్ల నిజాం లొంగిపోయి, కమ్యూనిస్టులపై తీవ్ర అణచివేత సాగించినప్పటికీ, అనగారిన వర్గాల కోసం లక్షలాది

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 12,2026

# సిరల ఉబ్బా?



కాళ్లలో సిరల ఉబ్బు (వెరికోజ్ వీన్స్) చూడటానికి ఎబ్బెట్టుగా అనిపించటమే కాదు. సమస్య తీవ్రమైతే నొప్పి, వాపు, చర్మం రంగు మారటం, పుండ్లు పడటం వంటివి తలెత్తుతాయి. వెరికోజ్ వీన్స్‌కు ప్రధాన కారణం కాలి సిరల్లోని కవాటాల సామర్థ్యం తగ్గటం. దీంతో రక్తం పైకి చేరుకోకుండా కిందికి జారిపోతూ.. అక్కడే నిల్వ ఉండిపోతుంది. దీంతో రక్తనాళాలు ఉబ్బిపోయి.. మెలికలు తిరిగినట్టుగా కనిపిస్తుంటాయి. కొన్ని జాగ్రత్తలతో ఇది ఇబ్బందికరంగా పరిణమించకుండా చూసుకోవచ్చు.

వ్యాయామంతో కాళ్లలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. ఇది సిరల్లో నిల్వ ఉన్న రక్తం పైకి చేరుకోవటానికి దోహదం చేస్తుంది. కాబట్టి పిక్క కండరాలకు పని కల్పించే తేలికైన వ్యాయామాలు- ఈత, నడక, సైకిల్ తొక్కటం, యోగా వంటివి చేయటం మంచిది.

ప్రత్యేకంగా తయారుచేసిన బిగుతైన సాక్స్ ధరించటమూ బాగా ఉపయోగపడుతుంది. ఇవి కాళ్లను గట్టిగా పట్టుకొని ఉండటం వల్ల కండరాల మీద ఒత్తిడి పడుతుంది. ఇలా ఇవి రక్తం పైకి చేరుకోవటానికి తోడ్పడతాయి.

పడుకున్నప్పుడు కాళ్ల కింద ఎత్తు పెట్టుకోవటం మేలు. గుండెకు సమానంగా లేదా ఎత్తుగా కాళ్లు ఉంటే సిరల్లో ఒత్తిడి తగ్గుతుంది. గురుత్వాకర్షణ ప్రభావంతో రక్తం తేలికగా గుండెకు చేరుకుంటుంది.


ఎక్కువసేపు కూర్చొని పనులు చేసేవారు మధ్య మధ్యలో కాసేపు లేచి అటూఇటూ అడుగులు వేయటం మంచిది. అలాగే ఎప్పుడూ ఒకేలా కాకుండా కూర్చునే స్థితిని మార్చుకోవాలి. కాలు మీద కాలు వేసి కూర్చోవద్దు.

మరీ బిగుతైన దుస్తులు ధరిస్తే నడుం కింది భాగానికి రక్త సరఫరా తగ్గుతుంది. కాబట్టి వదులైన దుస్తులు ధరించాలి. అలాగే ఎత్తు మడమల చెప్పులకు బదులు మామూలు చెప్పులు ధరిస్తే మంచిది.

ఉప్పు తగ్గించటం మంచిది. అలాగే పొటాషియంతో కూడిన బాదం, పిస్తా వంటి గింజపప్పులు తినటం మేలు.

# గుండెకు ప్లాస్టిక్ బెడద

సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు పర్యావరణ సమస్య మాత్రమే కాదు. ప్రజారోగ్య సమస్య కూడా. ఇవి మన శరీరంలోకీ ప్రవేశిస్తున్నాయి. మాయ, మెదడులోకీ విస్తరించినట్టు పరిశోధకులు గుర్తించారు. ఇటలీ పరిశోధకులు తాజాగా గుండె రక్తనాళాల్లోనూ వీటి ఉనికిని గుర్తించారు. తీవ్ర గుండెపోటు బారినపడ్డవారి రక్తంలో సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు పెద్దమొత్తంలో ఉంటున్నట్టు యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో వెల్లడించారు. రక్తనాళాలు మామూలుగా ఉన్నవారిలో 32% మందిలో, గుండె రక్తనాళాల్లో పూడికలు గలవారిలో 40% మందిలో సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు



కనిపించగా.. తీవ్ర గుండెపోటు బాధితుల్లో ఏకంగా 84% మందిలో ఇవి ఉంటున్నట్టు తేలింది. వీరిలో ప్లాస్టిక్ రేణువులు వైవిధ్యంగానూ ఉంటున్నాయి.

ముఖ్యంగా ప్యాకేజీలు, వినియోగ వస్తువుల్లో వాడే పాలీఇథలీన్ అనే ప్లాస్టిక్ ఎక్కువగా ఉంటున్నట్టు బయటపడింది. అంతేకాదు.. పొగ తాగటం, వాయు కాలుష్యంతోనూ ప్లాస్టిక్ రేణువుల మోతాదులు ముడిపడి ఉండటం గమనార్హం. సిగరెట్లు తాగేవారి రక్తంలో ఇవి ఆరు రెట్లు ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు ఊపిరితిత్తుల నుంచి రక్తంలోకి తేలికగా ప్రవేశించటానికి పొగ తాగటం దోహదం చేస్తుండొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. వాయు కాలుష్యం కూడా సరిగ్గా ఇలాగే ప్రభావం చూపుతుండొచ్చని అనుకుంటున్నారు. సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు గుండెపోటుకు దారితీస్తున్నట్టు ఈ అధ్యయనంలో రుజువు కాలేదు గానీ ఈ రెండింటికీ బలమైన సంబంధమే ఉంటోందని పరిశోధకులు చెబుతున్నారు. పర్యావరణ కాలుష్యం గుండె ఆరోగ్యం మీద విపరీత ప్రభావం చూపుతుండొచ్చనే రుజువులను ఇది మరింత బలపరుస్తోందని వివరిస్తున్నారు.

# ఫ్రిజ్ రహిత టీకా!

టీకాలు ఎంత అమూల్యమో చెప్పనక్కర్లేదు. కానీ ఏటా సుమారు సగం టీకాలు వ్యర్థంగా మిగిలిపోతుంటాయి. దీనికి ప్రధాన కారణం అతి వేడి లేదా అతి చల్లటి వాతావరణంలో ఉంచటం వల్ల చెడిపోవటమే. ఇకపై ఈ పరిస్థితి మారనుంది. తొలిసారిగా రిఫ్రిజరేటర్ అవసరం లేని టీకాల ప్రయోగ పరీక్ష బ్రిటన్‌లో విజయవంతమైంది. ఇందులో ద్రవ టెటనస్-డిఫ్తీరియా టీకాను 'ఫ్రిజ్ రహితంగా' పొడి రూపంలోకి మార్చి ఉపయోగించారు. ఏడాది వరకూ గది ఉష్ణోగ్రత వద్ద భద్రంగా ఉండటం దీని ప్రత్యేకత. టీకా ఇవ్వటానికి ముందు నీటితో కలిపి, సూది మందుగా మార్చుకోవచ్చు.

టీకాల తయారీ, నిల్వ, రవాణా దగ్గరి నుంచి వాటిని ఇచ్చేంత వరకూ కచ్చితంగా నిర్ణీత ఉష్ణోగ్రతలో భద్రపరచాల్సి (కోల్డ్ చెయిన్) ఉంటుంది. అయితే విద్యుత్, ఫ్రిజ్ సదుపాయాలు లేని పేద దేశాల్లో, యుద్ధ ప్రాంతాల్లో దీన్ని పాటించటం కష్టం. ఇలాంటి సవాలును అధిగమించటానికే బ్రిటన్‌లోని



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెల్త్ అండ్ కేర్ రిసెర్చ్ (ఎన్‌ఐహెచ్‌ఆర్) పరిశోధకులు కొత్త ఫ్రిజ్ రహిత పరిజ్ఞానం మీద దృష్టి సారించారు. కరవు సమయంలో ఎండిపోయి, చినుకు పడగానే చిగురించే మొక్కల స్ఫూర్తితో దీన్ని రూపొందించటం విశేషం. ఇలాంటి మొక్కలు ట్రెహలోజ్ అనే చక్కెరను పెద్దమొత్తంలో ఉత్పత్తి చేసుకుంటాయి. ఈ చక్కెర కరవులో మొక్కల కణాలు స్థిరంగా ఉండేలా చేస్తుంది. పొడి టెటనస్-డిఫ్తీరియా టీకాలోని అంశాలు భద్రంగా ఉండటానికి వాడుకున్నది ట్రెహలోజ్‌నే. ఇది సంప్రదాయ టీకాలతో సమానంగా రోగనిరోధక ప్రతిస్పందనను కలగజేస్తోందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ పరిజ్ఞానంతో కోల్డ్ చెయిన్ మీద ఆధారపడటం, టీకాలు చెడిపోవటం తప్పుతాయని.. ఎక్కువమందికి అందుబాటులోకి వస్తాయని వివరిస్తున్నారు.



## ఊపిరి కూడా పీల్చుకోవడం కష్టమైంది..

## నా పని సిక్స్‌లు కొట్టడమే: షఫాలీ

మహిళల ఆసియా కప్‌లో టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరుకుంది. సెమీస్‌లో బంగ్లాదేశ్‌పై హాఫ్ సెంచరీతో షఫాలీ వర్మ అదరగొట్టింది. మిగతా బ్యాటర్లు కాస్త ఇబ్బంది పడిన పిచ్‌పై షఫాలీ మాత్రం భారీ షాట్లను కొట్టగలిగింది. బంగ్లా ఫీల్డర్లు క్యాచ్‌లను వదిలేయడమూ షఫాలీకి కలిసొచ్చింది. అయితే, పవర్ ప్లేలో తన పని భారీ షాట్లు కొట్టడమేనని ఆమె తెలిపింది.

"ఇక్కడి వాతావరణం చాలా ఉక్కపోతగా అనిపించింది. ఒక్కోసారి ఊపిరి పీల్చుకోవడమూ కష్టంగా మారింది. అందుకే, బంతిని ఎదుర్కొని సమయంలో ఒకేసారి ఎక్కువగా గాలిని పీల్చి వదలడం చేస్తుండేదానిని. క్రీజ్‌లోకి వచ్చాక మాత్రం భారీ షాట్లు కొట్టేందుకే ప్రయత్నించా. పవర్ ప్లేలో వీలైనన్ని ఎక్కువ సిక్స్‌లు కొట్టడమే నా పని. మా జట్టు వ్యూహం కూడా అదే. తొలి ఆరు ఓవర్లలో కాస్త ఎక్కువ పరుగులు చేసేందుకు అవకాశం ఉంటుంది. దానిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నించా" అని షఫాలీ (రాష్ట్రుటుఖశ్రీఱ) తెలిపింది.

**ఫీల్డింగ్‌పై మాకెలాంటి ఆందోళన లేదు: దీప్తి శర్మ**

వరుసగా అన్ని మ్యాచుల్లోనూ గెలిచినా.. భారత ఫీల్డింగ్ మాత్రం గొప్పగా లేదు. సెమీస్‌లోనూ బంగ్లా బ్యాటర్లు ఇచ్చిన పలు అవకాశాలను టీమ్‌ఇండియా ఫీల్డర్లు జారవిడిచారు. దీనిపై దీప్తి శర్మ స్పందిస్తూ.. "జట్టుగా మేం ఫీల్డింగ్‌పైనా కసరత్తు చేస్తున్నాం. నెట్ సెషన్‌లోనూ ఎక్కువగా క్యాచ్‌లను ప్రాక్టీస్ చేస్తున్నాం. ఒక్కో రోజు ఎంత కష్టపడినా కలిసిరాదు. తప్పకుండా ఫైనల్‌లో గొప్ప ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. తుది పోరులో గెలిచి టైటిల్‌ను సొంతం చేసుకుంటాం. ఫైనల్‌లో ప్రత్యర్థి ఎవరైనా సరే మాకు పట్టింపు లేదు. ఏ జట్టునూ తేలికగా తీసుకోం. శ్రీలంక లేదా పాక్ ఏ టీమ్ వచ్చినా సమష్టిగా రాణించి కప్‌ను అందుకునేందుకు ప్రయత్నిస్తాం" అని దీప్తి శర్మ (ఐవవజూఱ రాష్ట్రుతీమ్ఖ) వెల్లడించింది.

**తెలుగమ్మాయి రికార్డు**

తెలుగు మహిళా క్రికెటర్ శ్రీ చరణి అద్భుత రికార్డు సృష్టించింది. భారత్ తరపున అత్యంత వేగంగా టీ20ల్లో 50 వికెట్లు తీసిన బౌలర్‌గా ఘనత సాధించింది. కేవలం 29 మ్యాచుల్లోనే ఆమె 50 వికెట్ల మైలురాయిని అందుకొంది. ఈ క్రమంలో పురుషుల, మహిళల భారత క్రికెట్‌లో కుల్‌దీప్ యాదవ్‌ను అధిగమించి శ్రీ చరణి ముందుకు దూసుకొచ్చింది. ఇక ఆసియా కప్ సెమీస్‌లోనూ బంగ్లాపై 4 ఓవర్లు వేసిన శ్రీ చరణి 14 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టింది.

# ఆటలో సెన్సేషన్.. మాటల్లో ఫన్: వైభవ్ అంటేనే వైరల్..!



ఓ వైపు తన వయసులోని పిల్లలు తోటి స్నేహితులతో గల్లీల్లో ఆడుకుంటుంటే.. ఈ 15 ఏళ్ల కుర్రాడు మాత్రం అంతర్జాతీయ క్రికెట్ బరిలోకి దిగాడు. బ్యాటింగ్‌లోనే కాదు.. బాడీ లాంగ్వేజ్‌లోనూ టెంపర్‌మెంట్ ఉందనే వ్యాఖ్యలు వినిపించాయి. కానీ, దులీప్ ట్రోఫీలో సందర్భోచితంగా వ్యవహరించిన తీరు అభిమానులను ఆకట్టుకుంది. ఇంతకీ ఆ సంచలనం ఎవరో ఇప్పటికే అర్థమై ఉంటుందిగా.. అదేనండీ మన చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ..

భారత ఎ జట్టు తరఫున శ్రీలంక పర్యటనకు వెళ్లినప్పుడు ఏం జరిగిందో అంతా చూశారు. అంతకుముందు అండర్ -19 వరల్డ్ కప్‌లోనూ ఇదే ధోరణి. అబ్బో.. ఈ కుర్రాడి ప్రవర్తన మరీ దుందుడుకుగా ఉందే అనే విమర్శలూ వచ్చాయి. కానీ, తాజాగా దులీప్ ట్రోఫీలో అతడు చూపించిన పరిణతి అద్భుతమనే చెప్పాలి. తనలో కేవలం టెంపర్ మాత్రమే కాదు హాస్య చతురతా ఉందని నిరూపించాడు. పరిస్థితులకు తగ్గట్టుగా మారిపోతానని వైభవ్ చేసి చూపించాడు. అందుకు తిలక్ వర్మ, ఇషాన్ కిషన్‌తో జరిగిన సంభాషణే ప్రత్యక్ష ఉదాహరణలు.

**సారు.. నన్నూ ఏడిపించాడండీ**

దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో తిలక్ వర్మ (౧ఱశ్రీఖని ఋతీమీఖ)ను వైభవ్ సూర్యవంశీ ఉడికించాడు. బ్యాటింగ్ చేస్తోన్న తిలక్‌ను రెచ్చగొట్టేలా ఏవో కామెంట్లు చేస్తూ తాకుతూ వెళ్లాడు. వెంటనే తిలక్ అక్కడే ఉన్న అంపైర్‌తో "చూడండి సర్.. వైభవ్ ఏదో అంటున్నాడు" అని ఫిర్యాదు చేశాడు. ఆ వెంటనే వైభవ్ స్పందిస్తూ 'సార్.. నన్నూ తొలి ఇన్నింగ్స్ సమయంలో ఏడిపించాడండీ. నాకూ ఇలాగే జరిగింది' అని అనడంతో అంతా నవ్వేశారు. అంతకుముందు వైభవ్ బ్యాటింగ్ సమయంలోనూ తిలక్ చాలా దగ్గరగా వెళ్లి 'కమాన్' అన్నట్లు ఆటపట్టించాడు.

**సమయస్ఫూర్తిగా స్పందిస్తూ..**

మైదానంలో ఎలాంటి ప్రత్యర్థితో ఏం మాట్లాడాలో బాగా తెలిసిన వైభవ్.. బయట కూడా అంతే సమయస్ఫూర్తితో సమాధానాలు ఇస్తాడు. దులీప్ ట్రోఫీ ముగిసిన తర్వాత ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్‌తో సూర్యవంశీ సరదాగా సంభాషించాడు. వీరిద్దరూ బిహార్ నుంచి వచ్చినవారే. ఇషాన్ గైర్హాజరీలో వైభవ్ జట్టుకు కాసేపు సారథిగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఓ డీఆర్‌ఎస్ తీసుకుని సక్సెస్ అయ్యాడు. ఆ తర్వాత ప్రతి సక్సెస్ డీఆర్‌ఎస్ విషయంలోనూ ఇలానే తనకంటే ముందే వైభవ్ చెప్పి క్రెడిట్ కొట్టేసేవాడని.. సోషల్ మీడియాలో అంతా వైభవ్‌నే పొగిడేవారంటూ ఇషాన్ (×ంష్ట్రుఱ ఖఱంష్ట్రుఱ) వ్యాఖ్యానించాడు. ఆ వెంటనే వైభవ్ స్పందిస్తూ.. "అయితే, మీరు మైదానం వీడిన తర్వాత ఎవరు రివ్యూలు తీసుకున్నారో అదీ చెప్పండి" అని అడిగేశాడు. 'అవును బాబూ. నువ్వే. భవిష్యత్తు సారథివి సరేనా?' అని ఇషాన్ అనడంతో ఇద్దరూ నవ్వేశారు. ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్ ఇషాన్ అయితే.. అతడికి డిప్యూటీ వైభవ్ సూర్యవంశీనే.

## సచిన్ రికార్డ్‌కు దగ్గరగా జో రూట్.. వివ్ రిచర్డ్స్ ఆసక్తికర కామెంట్స్

ప్రపంచ క్రికెట్‌లో దిగ్గజ ఆటగాడు సచిన్ తెండుల్కర్ (ఝఎష్ట్రఱఅ =వఎశీతీసం) సృష్టించిన రికార్డులు కోకొల్లలు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సచిన్ ఇప్పటికీ కొనసాగుతున్నాడు. ఈ రికార్డుకు ఇంగ్లాండ్ కెప్టెన్ జో రూట్ చేరువగా వచ్చాడు. సచిన్ ఖాతాలో 15,921 పరుగులు ఉండగా.. రూట్ ఇప్పటి వరకు 14,208 రన్స్ సాధించాడు. ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్న అతడు కనీసం రెండేళ్లు ఆడితే చాలు సచిన్‌ను అధిగమించడం పెద్ద కష్టమేం కాదు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జెఫ్రీ బాయ్‌కాట్ కంటే రూట్ బెటర్ బ్యాటర్‌గా నిరూపించుకున్నట్లేనని




సరదాగా కామెంట్ చేశాడు.

"ఇప్పుడు జో రూట్ కెప్టెన్. తప్పకుండా తుది జట్టులో ఉంటాడు. సచిన్ రికార్డును అధిగమించడానికి అనుకూలమైన పరిస్థితుల్లోనే ఉన్నాడు. క్రికెట్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది. అంతేకాకుండా ఇంగ్లాండ్ దిగ్గజం జెఫ్రీ బాయ్‌కాట్‌కూ ఓ సందేశం పంపినట్లు అవుతుంది. యార్క్‌షైర్ నుంచి వచ్చిన అత్యుత్తమ బ్యాటర్ ఇక నుంచి రూట్ (జీశీవ =శీశ్) అని బాయ్‌కాట్‌కు చెప్పినట్లు అవుతుంది" అని రిచర్డ్స్ వెల్లడించాడు.

**మా అబ్బాయికి మంచి రికార్డు ఉంది: మ్యాట్ రూట్**

రూట్ తండ్రి మ్యాట్ రూట్ ఈ రికార్డుపై తన అభిప్రాయం వెల్లడించాడు. "గతంలో కెప్టెన్‌గా ఉన్నప్పుడు రూట్ ఒక్క ఏడాదిలోనే 1,700 పరుగులు రాబట్టాడు. కెప్టెన్సీ భారం కాదని నిరూపించాడు. ఫిట్‌గా, ఏకాగ్రతతో ఉండి.. ఆడాలనే కోరిక ఉన్నంతకాలం సచిన్ రికార్డును అందుకోవడం పెద్ద కష్టమేం కాదు" అని మ్యాట్ తెలిపారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 12,2026




# ఏడు భాగాలుగా 'శ్రీమద్భాగవతం'..

వెండితెరపై మరో ఆధ్యాత్మిక చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. 'శ్రీమద్భాగవతం' పేరుతో ఓ ప్రతిష్టాత్మక చిత్రం రూపొందనుంది. 'రామాయణ్', 'శ్రీ కృష్ణ' వంటి సీరియళ్లతో భారతీయ టెలివిజన్ చరిత్రలో ప్రత్యేక స్థానం సృష్టించుకున్న సాగర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. మొత్తం ఏడు భాగాలుగా ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించనున్నట్లు మేకర్స్ తెలిపారు. మొదటి భాగం 'శ్రీమద్భాగవతం : పార్ట్ వన్- విష్ణురథ' అనే పేరుతో రానున్నట్లు ప్రకటించారు.'రామాయణ్' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న రామానంద్ సాగర్ మనవళ్లు ఆకాశ్ సాగర్ చోప్రా, అమృత్ సాగర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ ప్రాజెక్ట్‌ను పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్‌లో సినిమాలోని కీలక సన్నివేశాలు రూపొందనున్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో అంతర్జాతీయ సాంకేతిక నిపుణుల భాగస్వామ్యం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 2027లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది.

# అందుకే చాలా వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టా: సమంత

నటి, నిర్మాతగానే కాకుండా చాలా వ్యాపారాల్లోనూ పెట్టుబడులు పెట్టి వ్యాపారవేత్తగానూ ముందుకు సాగుతున్నారు సమంత ప్రస్తుతం తల్లి కాబోతోన్న అనుభూతిని ఆస్వాదిస్తోన్న ఆమె.. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒకానొక సమయంలో పూర్తిగా నటనకు స్వస్తి చెప్పాలని భావించినట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత జీవితంలో వచ్చిన మార్పుల కారణంగా తనకు ఆ నిర్ణయం తీసుకోవాలనిపించినట్లు చెప్పారు. "అనారోగ్యం కారణంగా సంవత్సరం విరామం తీసుకున్నప్పుడు ఇతర రంగాలపై దృష్టి పెట్టాలని భావించాను. ఇకపై ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని వీలైతే యాక్టింగ్ కాకుండా మరేదైనా వృత్తిని చూసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. దాంతో నేను కాస్త భయపడి, వారి సలహాను సీరియస్‌గా తీసుకున్నాను. నాకు నమ్మకం ఉన్న వ్యాపారాలు చాలా వాటిల్లో పెట్టుబడులు పెట్టాను. వ్యాపారవేత్తగా మారాక జీవితాన్ని చాలా ఆస్వాదిస్తున్నాను. ఆరోగ్యం బాగాలేనప్పుడు 'సిటాడెల్' షూటింగ్‌లో పాల్గొనడం చాలా ఇబ్బందికరమైన అనుభవం. నా వల్ల సెట్‌లో ఉన్న మిగతా వారి సమయం వృథా కాకూడదని అనుకున్నాను. చేయలేనని చాలా ఈమెయిల్స్ పెట్టా. కానీ, వాళ్లు నేనే నటించాలని కోరడంతో అది పూర్తి చేశా. 'మా ఇంటి బంగారం' చిత్రానికి కూడా మొదట నిర్మాతగానే తెరవెనుక పనిచేయాలని అనుకున్నా. రాజ్ ప్రోత్సాహం, బలవంతం వల్ల నటించాను" అని సమంత చెప్పారు.
రివ్యూ: ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్.. ఆనంద్, వైష్ణవిల రొమాంటిక్ డ్రామా మెప్పించిందా?
ఇక తనపై వచ్చిన ట్రోల్స్ గురించి సమంత మాట్లాడారు. కాలం తనకు ఎన్నో నేర్పిందని తెలిపారు. "గతంతో పోలిస్తే ఇప్పుడు అనవసరమైన మాటలను



పట్టించుకోవడం మానేశాను. నేను ఆనందంగా ఉండడానికి కారణాలను డైరీలో రాసుకునేదాన్ని. అలాగే నేను చేయాలనుకున్న పనులను కూడా నోట్ చేసుకునేదాన్ని (ఘుఘెుత్ష్ఘుౄావతీంశీఱుశ్రీ ాఅటవ). మన జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నప్పుడు ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలి. నా గురించి నెగెటివ్‌గా మాట్లాడాలి అని ఇతరులు ఒక నిర్ణయానికి వచ్చేసినప్పుడు వాళ్ల అభిప్రాయాన్ని నేను ఏం చేసినా మార్చలేను. అలాంటప్పుడు వారిని ఒప్పించడానికి నా సమయాన్ని వృథా చేసుకోవడం ఎందుకు? దానికి మించిన ముఖ్యమైన పనులు చాలా ఉన్నాయి. మానసికంగా బలహీనంగా ఉన్న రోజుల్లో ట్రోలింగ్స్ బాధ కలిగించేవి. కానీ, ఇప్పుడు వాటి గురించి ఆలోచనలు చాలా వరకు తగ్గిపోయాయి" అని సమంత వివరించారు.


# ఇరుముడి నాకు గౌరవాన్ని తెచ్చిపెట్టింది: రవితేజ



"నటుడిగా నాకెంతో సంతృప్తిని.. గౌరవాన్ని అందించిన సినిమా 'ఇరుముడి" అన్నారు కథానాయకుడు రవితేజ. ఈ చిత్ర విజయానికి.. తనకింత పేరు, గౌరవం దక్కడానికి పూర్తి క్రెడిట్ దర్శకుడు శివ నిర్వాణకే చెందుతుందని తెలిపారు. ఆయన.. ప్రియా భవానీ శంకర్ జంటగా నటించిన ఈ సినిమాని శివ నిర్వాణ తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. బేబీ నక్షత్ర, సాయి కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో గురువారం రాత్రి హైదరాబాద్‌లో విజయోత్సవ వేడుకను నిర్వహించారు. దర్శకులు అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, బుచ్చిబాబు సానా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్ర బృందంతో పాటు డిస్ట్రిబ్యూటర్లకు షీల్డ్స్ ప్రదానం చేశారు.
అనంతరం రవితేజ మాట్లాడుతూ.. "ఈ విజయం చాలా ఆనందాన్నిచ్చింది. ఈ చిత్ర విషయంలో డిస్ట్రిబ్యూటర్లు ఎలా మాట్లాడుతున్నారు.. ఎంత సంతోషంగా ఉన్నారన్నది వింటుంటే చాలా సంతృప్తిగా అనిపించింది. యావరేజ్ సినిమాలుంటాయి.. హిట్లుంటాయి.. ఫ్లాప్‌లు ఉంటాయి.. కానీ, నాకీ సినిమా విపరీతమైన గౌరవాన్ని తెచ్చిపెట్టింది. అది నాకు మరింత ఆనందాన్నిచ్చింది. ఈ చిత్రానికి ఆత్మ జీవీ ప్రకాశ్ సంగీతం. నేను దర్శకుడు శివని పని రాక్షస అని పిలుస్తా. ఎందుకంటే నేనీ చిత్రానికి చేసినన్ని నైట్ షూట్‌లు అంతకు ముందెప్పుడూ చేయలేదు. ఈ చిత్ర ప్రయాణాన్ని చాలా ఆస్వాదించా" అన్నారు.
"తెలుగు ప్రేక్షకులంతా అన్ని పండగల్ని కలిపి ఒకే పండగగా మార్చారు. అదే 'ఇరుముడి'. దీని కోసం శివ నిర్వాణ ఎంత కష్టపడ్డాడో నాకు తెలుసు. ఇది తనకు జీవితాంతం గుర్తుంచుకునే చిత్రమవుతుంది" అన్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ.. "నేను దేని కోసమైతే ఈ సినిమా చేశానో ఆ లక్ష్యం పూర్తయింది. ఎందుకంటే ఇప్పుడిది నా చిత్రం కాదు.. రెండు తెలుగు రాష్ట్రాలది. ప్రేక్షకులు దీన్ని అంతలా తమ సొంతం చేసేసుకున్నారు" అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ ఎర్నేని, రవిశంకర్, కోన వెంకట్, టీజీ విశ్వప్రసాద్, బీవీఎస్ రవి, సాహు గారపాటి, సాయి కుమార్, హేషమ్ అబ్దుల్ వహాబ్, జీవీ ప్రకాశ్ కుమార్, అనంత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వృషకర్మ.. విడుదల ఆరోజే

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి వస్తున్న చిత్రం 'వృషకర్మ'. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. స్పర్శ్ శ్రీవాస్తవ కీలక పాత్ర పోషిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ చిత్రాన్ని డిసెంబరు 4న విడుదల చేయనున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అందులో చైతన్య చేతిలో ఓ ఆయుధం లాంటి వస్తువుని



పట్టుకుని సీరియస్ లుక్‌లో ఆసక్తికరంగా కనిపించారు. "ఇంతవరకు ఎవరూ స్పృశించని నేపథ్యంలో మైథాలజీ, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల మేళవింపుగా ఈ సినిమాని రూపొందిస్తున్నాం. ఇది కచ్చితంగా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందించేలా ఉంటుంది. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించి నాగచైతన్య పాత్ర చిత్రీకరణ పూర్తయింది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి అజనీష్ లోక్‌నాథ్ సంగీతమందిస్తుండగా.. రాగుల్ డి.హెరియన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఆ నిబంధనలు మహిళలకే ఎందుకు? వివాహ సంప్రదాయాలపై నమిత వ్యాఖ్యలు

తమిళ, తెలుగు చిత్రాలతో ప్రేక్షకులకు సుపరిచితమైన నటి నమిత . ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ భామ.. పురుషులకు లేని కొన్ని నిబంధనలు మహిళలకే ఎందుకంటూ ప్రశ్నించారు. వివాహ సంప్రదాయాలు, మహిళలపై సమాజం మోపుతున్న బాధ్యతలపై ఆమె పలు వ్యాఖ్యలు చేశారు. "తాళి మహిళలే ఎందుకు ధరించాలి? ఆడవాళ్లే బొట్టు పెట్టుకోవాలని, సంప్రదాయాలు పాటించాలని ఎందుకు ఆశిస్తారు? పురుషులకు లేని ఈ నిబంధనలన్నీ మహిళలకే ఎందుకు?" అని నమిత ప్రశ్నలు కురిపించారు. భర్త దీర్ఘాయుష్షు కోసం మహిళలు చేసే వరలక్ష్మీ వ్రతం లాంటి ఆచారాలపైనా ఆమె స్పందించారు. 'నా భర్త సురక్షితంగా ఉండాలని నేను ఉపవాసం ఉంటాను. కానీ, భార్య క్షేమం కోసం భర్త కనీసం ఏడాదిలో ఒక్క రోజైనా కేటాయించాలనే నియమం ఉందా? అలాంటిదేమీ లేదు. సమాజం అలాంటివి ఎందుకు సృష్టించలేదు? అన్ని నిబంధనలూ మహిళలకే ఎందుకు?' అని ఆమె ప్రశ్నించారు



# ప్రోటీన్ పౌడర్‌లో పురుగులు.. తుకారాం ముండేను ట్యాగ్ చేసిన నటి

తాను కొన్న ప్రోటీన్ పౌడర్ డబ్బాలో పురుగులు ఉన్నాయంటూ బాలీవుడ్ నటి బిపాసా బసు పెట్టిన పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ తుకారాం ముండేను ఆమె సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేశారు. "మేం కొనే వస్తువులు, పదార్థాలు అన్ని కల్తీగానే ఉంటున్నాయి. ఇలా కల్తీ లేకుండా మీరు మాత్రమే చేయగలరు. మీరే మా చివరి ఆశ" అని బిపాసా తన రీల్‌లో చెప్పారు.రివ్యూ: ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్.. ఆనంద్, వైష్ణవిల రొమాంటిక్ డ్రామా మెప్పించిందా?
కొత్త డబ్బా ఓపెన్ చేయగానే పౌడర్ నిండా చిన్న చిన్న పురుగులే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందులోని నాణ్యతా లోపాన్ని కూడా ఆమె వివరించారు. మహారాష్ట్రలో ఆహార భద్రతపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తోన్న తుకారాం ముండే (ఎబస్ఘుతీఘుఎ వీబఅనష్త్రవ) దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ ఘటనతో వినియోగదారుల భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. మరోవైపు ఆహార భద్రత విషయంలో తుకారం దూకుడు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘిస్తే సామాన్యులైనా.. సెలబ్రిటీలైనా ఒక్కటే అన్నట్టుగా చర్యలకు దిగుతున్నారు. ఇటీవల బాలీవుడ్ స్టార్ నటులు షారుక్ ఖాన్, అజయ్ దేవ్‌గణ్, టైగర్ ష్రాఫ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం




# 'జనవరి 12 విడుదల'.. 'సంక్రాంతికి బ్లాక్ బస్టర్': జీవీ ప్రకాశ్

వెంకటేశ్ , కల్యాణ్‌రామ్ కీలక పాత్రల్లో, అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'జనవరి 12 విడుదల'. కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలు. అయితే, విడుదలకు ముందే సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ 90 నిమిషాల పాటు ఈ సినిమాని చూసినట్టు వెల్లడించారు. మూవీలోని ఓ సన్నివేశానికి సంబంధించిన ఫొటోను 'ఎక్స్' వేదికగా ఆయన పంచుకున్నారు. 'ఇప్పుడే 90 నిమిషాల పాటు సినిమాను చూశాను. సంక్రాంతికి బ్లాక్‌బస్టర్ రాబోతోంది' అని దర్శకుడు అనిల్ రావిపూడిని ట్యాగ్ చేస్తూ జీవీ ప్రకాశ్ పోస్ట్ చేశారు.ఆ నిబంధనలు మహిళలకే ఎందుకు? వివాహ సంప్రదాయాలపై నమిత వ్యాఖ్యలు
ఈ చిత్రంలో వెంకటేశ్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'గా నటిస్తున్నారు. 'ఎఫ్ 2', 'ఎఫ్ 3', 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వర ప్రసాద్ గారు' వంటి హిట్ చిత్రాల తర్వాత వెంకీ, అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న చిత్రమిది. ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు నివాళులర్పిస్తూ 'అప్పుల అప్పారావు' సినిమాలోని కామెడీ సీక్వెన్స్ రిఫరెన్స్‌తో ఇటీవల ఈ చిత్ర టైటిల్‌ను ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ మైసూరులో శరవేగంగా జరుగుతోంది. 2027 సంక్రాంతి కానుకగా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 12,2026

# ఘనంగా ఇరుముడి బ్లాక్ బస్టర్ సెలెబ్రేషన్స్.. నాకు రెస్పెక్ట్ తెచ్చిపెట్టిన సినిమా అంటూ రవితేజ ఎమోషనల్

జన తెలంగాణ సినిమా




మాస్ మహారాజా రవితేజ 'ఇరుముడి' బాక్సాఫీస్ దగ్గర సక్సెస్ ఫుల్ రన్ కొనసాగిస్తోంది. అన్ని వర్గాల ఆడియన్స్ ఈ సినిమాకు బ్రహ్మ రథం పడుతున్నారు. భారీ వసూళ్లతో దూసుకెళ్తున్న ఈ సినిమా నేటికీ స్ట్రాంగ్ కలెక్షన్స్ నమోదు చేస్తుండటం విశేషం. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర జోరును కొనసాగిస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ సినిమా బ్లాక్ బస్టర్ సెలెబ్రేషన్స్ నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంగా హీరో రవితేజ మాట్లాడుతూ.. మా డైరెక్టర్లు, ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ చాలా చాలా థాంక్స్. ఇక నేను మాట్లాడటానికి ఏమీ లేదు.. అందరూ ఈ సక్సెస్ గురించి ఎంతో చెప్పారు. ఈ సినిమా నాకు విపరీతమైన సాటిస్ఫాక్షన్ ఇచ్చింది. ఎంతో రెస్పెక్ట్ తెచ్చి పెట్టింది. ఈ సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ వేల వేల కృతజ్ఞతలు. మమ్మల్ని శివ ఎన్నో నైట్స్ కష్టపెట్టి సూపర్ సక్సెస్ ఇచ్చారు. సినిమా సెట్స్ లో అందరం ఎంతో సరదాగా ఎంజాయ్ చేశాము. కోట శ్రీనివాసరావు బాబాయ్ అంత టాలెంట్ ఉన్న నటుడు అజయ్ ఘోష్. ఏ క్యారెక్టర్ అయినా చేయగలడు. సాయి అన్న, ప్రియా భవాని మీరు సూపర్ అంతే. చాలా మంది నాకు ఫోన్స్ చేస్తూ ఒక్కో సీన్ గురించి వాళ్ళ రియాక్షన్స్ చెబుతుంటే నా ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సినిమాతో నాకు ఇంత రెస్పెక్ట్ వచ్చింది అంటే ఆ క్రెడిట్ మొత్తం నివ నిర్వాణకే. యాక్టర్ గా నేను ఇప్పుడు చాలా గర్వంగా ఫీల్ అవుతున్నా. ఇరుముడి అంటే శివ, శివ అంటే శివ నిర్వాణ. ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్" అన్నారు. రైటర్, ప్రొడ్యూసర్ బీవీఎస్ రవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. శివ నిర్వాణ న్యూ ఏజ్ ఫిలిం మేకర్. ఈ సినిమా ఓకే చేసిన తర్వాత రవితేజకు కాల్ చేసి ఈ సినిమా సూపర్ సక్సెస్ అవుతుందని చెప్పా. అప్పటిదాకా నాకు ఇరుముడి అనే టైటిల్ తెలియదు, ఇది అయ్యప్ప సినిమా అని కూడా తెలియదు కానీ నాకు ఒక్కటే నమ్మకం శివ నిర్వాణ టైప్ మేకింగ్. ఈ సినిమా కోసం రవితేజ ఎంతో కష్టపడ్డారు. ఆయన లాగా ఐక్యూ ఉన్న హీరోలు చాలా అరుదు. డైరెక్టర్ ని నమ్మిన హీరోలు, కథను నమ్మిన ప్రొడ్యూసర్స్ ఉన్నంత కాలం సినిమాలు హిట్ అవుతూనే ఉంటాయి. తెలుగు సినిమా గతిని మార్చేసిన ఘనత మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలదే. ఇరుముడి సినిమాలో నటులు లేరు క్యారెక్టర్స్ ఉన్నాయి. సాయి కుమార్ అయితే గురు స్వామిగా ఓ మార్క్ క్రియేట్ చేశారు. ఆయన తప్ప ఈ సినిమా ఎవ్వరూ చేయలేరేమో. మంచి సినిమా చేస్తే నిజాయితీగా డబ్బులొస్తాయని నిరూపించింది ఇరుముడి. జీవీ ప్రకాష్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రధాన బలం" అన్నారు.రైటర్ కోన వెంకట్ మాట్లాడుతూ.. "ఇరుముడి కథ మొదట విన్నది నేనే. అందుకే ఈ సినిమాకు ఫస్ట్ ప్రేక్షకుడిని నేనే. నేను కథ వినగానే చెప్పా, ఈ సినిమా బిగ్గెస్ట్ హిట్ కాబోతోంది అని మైత్రి నిర్మాతలు రవి గారికి, నవీన్ గారికి చెప్పా. ఈ సినిమాలోని పాత్రకు రవితేజ కాకుండా ఇంకే హీరో సూట్ కాదు అని శివ నిర్వాణకు చెప్పాను. కథను ఎలా అయితే చెప్పాలని అనుకుంటాడో అలాగే తీస్తాడు శివ నిర్వాణ. ఈ సినిమాను ప్రేక్షకులు గెలిపించారు. మంచి కథతో జెన్యూన్ సినిమా తెస్తే అందులో ఐటెం సాంగ్స్, కమర్షియల్ యాంగిల్స్ అవసరం లేదని తెలుగు ప్రేక్షకులు నిరూపించారు. ఇరుముడి సినిమా ఇండియా మొత్తాన్ని వణికించింది. టాలీవుడ్ లో శివ నిర్వాణ మోస్ట్ రిస్పెక్టబుల్ డైరెక్టర్ అవుతాడు. రవితేజ చాలా తెలివైనోడు. కథలో డెప్త్ ఈజీగా ఆయన పసిగట్టగలడు. దాదాపు అందరు తెలుగు దర్శకులకు ఛాన్స్ ఇచ్చింది ఆయనొక్కడే. రవితేజకు సక్సెస్ వస్తే మేమంతా ఇండస్ట్రీకి సక్సెస్ వచ్చినట్లు ఫీల్ అవుతాం" అన్నారు. యాక్టర్ అజయ్ ఘోష్ మాట్లాడుతూ.. "జనాలు హాల్ కి రావట్లేదు, ఓటీటీల్లోనే చూస్తున్నారు అనేది అబద్ధం. కొడితే కుంభ స్థలం బద్దలవ్వాలి. ఇరుముడి అదే నిరూపించింది. ఒక దర్శకుడికి ఉండాల్సిన దార్శనికత శివ నిర్వాణకు ఉంది. ఇరుముడి కథలో ఉన్న దమ్ము, నిజ జీవితంలోని భావోద్వేగాలు ఈ సినిమాను బ్లాక్ బస్టర్ చేశాయి. ఇది కదా కథ అంటే. మళ్ళీ పాత రోజులు రాబోతున్నాయి. ఈ సినిమా సక్సెస్ చేసిన ప్రేక్షక దేవుళ్ళకి థ్యాంక్స్" అన్నారు. సాయి కుమార్ మాట్లాడుతూ.. "శుభ సాయంత్రం. ఇరుముడి సినిమాను ఆదరించి అభిమానిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. శివ, ఇంత గొప్ప క్యారెక్టర్ నాకు ఇచ్చినందుకు చాలా గర్వ పడుతున్నా. ఇప్పటికీ ఈ సినిమా గురించి ఎందరో మెసేజెస్ పెడుతున్నారు. ఈ సినిమాలోని ప్రతి ఒక్కరూ ఎంతో గొప్పగా నటించారు. చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా హిట్ అయితే ప్రపంచం చూస్తుందని రవితేజకు చెప్పాను. అదే నిజమైంది. మొన్న తిరుపతి వెళితే ప్రతి ఒక్కరూ గురు స్వామి అని అంటుండటం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇలాంటి సినిమాలు ఇంకా ఎన్నో రావాలి, ఇండస్ట్రీ గొప్పగా ఉండాలి, సో హోపీ. స్వామియే శరణం అయ్యప్ప" అన్నారు. ఇరుముడి సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ మాట్లాడుతూ.. ఈ సినిమాకు సంగీతం అందించడం అదృష్టంగా భావిస్తున్నా. శివ నిర్వాణ కథను ఎంతో అద్భుతంగా మలిచారు. అందరికీ థ్యాంక్స్ అన్నారు. అనంత శ్రీరామ్ మాట్లాడుతూ.. ఈ సినిమా కోసం ప్రచారానికి ఏం మాట్లాడిన అవసరం లేదు. ఈ సినిమాలో యాలాల పాట రాశాను. ఏ హుక్ స్టెప్ లేని ఈ పాటకు 2 లక్షల రీల్స్ చేశారనే ఆ విజయం మీరే అర్థం చేసుకోవచ్చు. ఈ అవకాశం ఇచ్చిన శివ నిర్వాణం గారికి స్పెషల్ థ్యాంక్స్ అన్నారు. యాక్టర్ బేబీ నక్షత్ర మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా సక్సెస్ లో భాగం అయిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. నాకు ఈ సినిమా అవకాశం ఇచ్చిన శివ నిర్వాణ గారికి, మైత్రి నిర్మాతలకు స్పెషల్ థాంక్స్ అన్నారు.హీరోయిన్ ప్రియా భవాని శంకర్ మాట్లాడుతూ.. ఇరుముడి సినిమా సక్సెస్ మీ అందరితో పంచుకుంటున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాలో భాగంగా కావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. రవితేజ, శివ నిర్వాణతో పాటు చిత్ర యూనిట్ మొత్తం ఎంతో సపోర్ట్ చేసింది. ఈ సినిమాను సక్సెస్ చేసిన ప్రేక్షక దేవుళ్ళకు స్పెషల్ థ్యాంక్స్ అన్నారు. నిర్మాత నవీన్, రవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 20 రోజుల నుంచి చాలా సంతోషంగా ఉన్నాం. ఇరుముడి సినిమా చేసే అవకాశం మాకు రావడం నిజంగా అదృష్టం. ఈ అవకాశం ఇచ్చిన దేవుడికి, శివ నిర్వాణకు స్పెషల్ థ్యాంక్స్. సాయి కుమార్, అజయ్ ఘోష్, రవితేజ, ప్రియా సహా ఈ సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరూ ఎంతో క్షటపడి మంచి అవుట్ పుట్ ఇచ్చారు. సినిమాకు పూనకం వస్తే బ్లాక్ బస్టర్, ఆడియన్స్ కి పూనకం వస్తే ఇరుముడి అనే ఉదాహరణలు ఎన్నో విని చాలా సంతోష పడ్డాము అన్నారు.డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ.. ఇప్పటికే ఈ సినిమా గురించి చాలా మాట్లాడాము. ఈ సినిమా ఎంత సక్సెస్ అయిందో అందరికీ తెలుసు. గత 20 రోజులుగా ఇండస్ట్రీ నుంచి చాలా మంది కాల్ చేసి ప్రశంసించారు. రవితేజతో ఇలాంటి సినిమా చేయడం ఎంతో ఆనందంగా ఉంది. కోన వెంకట్, బీవీఎస్ రవికి స్పెషల్ థాంక్స్. నేను నమ్మేది ఒక్కటే, ఒక పనిని నిజాయితీగా చేస్తే సక్సెస్ అదే వస్తుంది. ఫ్యచర్ లో కూడా ఇలాంటి ఎన్నో సినిమాలు తీస్తా అని నమ్మకంగా చెబుతున్నా అన్నారు.

# 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' సినిమాపై మా నమ్మకాన్ని నిజం చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు: కథానాయకుడు ఆనంద్ దేవరకొండ

జన తెలంగాణ సినిమా

**'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్'.. కమర్షియల్ లెక్కలు కాదు, మనసుకు నచ్చి చేసిన సినిమా ఇది: నిర్మాత సూర్యదేవర నాగవంశీ**

బ్లాక్ బస్టర్ 'బేబీ' జోడీ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్'. '90ం' వెబ్ సిరీస్ తో తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న యువ దర్శకుడు ఆదిత్య హాసన్, ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయమయ్యారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. 'బేబీ' జోడీ, '90ం' దర్శకుడి కలయికలో సితార నిర్మించిన సినిమా కావడంతో విడుదలకు ముందే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా యువతలో తారాస్థాయి అంచనాలను ఏర్పరచుకున్న 'ఎపిక్' చిత్రం.. సెప్టెంబర్ 11 విడుదల తేదీ కాగా, సెప్టెంబర్ 10 రాత్రి ప్రీమియర్స్ తోనే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకుంది. సహజమైన హాస్యం, సున్నితమైన భావోద్వేగాలతో ప్రతి ఒక్కరినీ కట్టిపడేస్తోంది. సినిమాకి అద్భుతమైన స్పందన లభిస్తుండటంతో చిత్ర బృందం ప్రెస్ మీట్ నిర్వహించి.. తమ సంతోషాన్ని పంచుకోవడంతో పాటు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసింది.కథానాయకుడు ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ.. "ప్రీమియర్స్ నుంచే సినిమాకి మంచి స్పందన లభించింది. ఇందులో ఉన్న కంటెంట్ చూసి, ఇది ఐదేళ్ల తర్వాత రావాల్సిన సినిమా అంటున్నారు. ప్రేమ కథ, కుటుంబ భావోద్వేగాలు ప్రతి ఒక్కరికీ నచ్చుతున్నాయి. ఇది నిజాయితీగా చేసిన సినిమా. నేను విదేశాల్లో చదువుకున్నాను. అందుకే ఈ కథకు బాగా కనెక్ట్ అయ్యాను. మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన యువకుడి ప్రయాణం, ఆ భావోద్వేగాలు, తండ్రితో జరిగే సంభాషణలు ఇవన్నీ నా మనసుకు దగ్గరయ్యాయి. 90ం సిరీస్ చూసినప్పుడే ఆదిత్య హాసన్ గొప్ప రచయిత అనుకున్నాను. ఇప్పుడు 'ఎపిక్' చూసిన తర్వాత కూడా అందరూ డైలాగ్స్ గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. సినిమాలో ఆదిత్య పాత్రకు, ఆ రచనకు, ఆ ప్రేమ కథకు నేను కనెక్ట్ అయ్యాను. అందుకే ఎంతో నమ్మి ఈ సినిమా చేశాను. ఇప్పుడు ప్రేక్షకుల నుంచి కూడా మంచి స్పందన వస్తుండటం సంతోషంగా ఉంది. ఫస్ట్ హాఫ్ లో కామెడీ, సెకండ్ హాఫ్ లో ఎమోషన్స్ అందరికీ నచ్చుతున్నాయి."



అన్నారు. కథానాయిక వైష్ణవి చైతన్య మాట్లాడుతూ.. "సినిమా చూసి ఎందరో నాకు మెసేజ్ లు చేశారు. ఆదిత్య పాత్ర గురించి, కదలి పాత్ర గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు. తెరపై తమను తాము చూసుకున్నట్టు ఉందని ఎందరో నాకు మెసేజ్ లు చేశారు. మేమందరం నమ్మి చేసిన కొత్త ప్రయత్నమిది. నా ఫ్రెండ్స్, కజిన్స్ తో కలిసి నేను సినిమా చూశాను. పీరియడ్స్, ౹ాజూణ వంటి అంశాల గురించి సినిమాలో ప్రస్తావించడాన్ని వారు ప్రశంసించారు. ఆ పరిస్థితి ఎవరికైనా చెప్పినా అర్థంకాదు. అది అనుభవించే అమ్మాయిలకు మాత్రమే తెలుస్తుంది. ఆ సమయంలో తనపై కేర్ చూపించేవారు కావాలని ప్రతి అమ్మాయికి అనిపిస్తుంది. ఈ సినిమాలో అబ్బాయి నిజాయితీగా కేర్ చూపిస్తాడు, ప్రేమిస్తాడు. అది అందరికీ నచ్చుతుంది. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ సినిమా బాగా నచ్చుతోంది." అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "ఎపిక్ సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా యువతకు బాగా నచ్చుతోంది. త్వరలో సీక్వెల్ ప్లాన్ చేస్తాం. ప్రేక్షకుడిగా నాకు రొమాంటిక్ కామెడీ సినిమాలంటే ఇష్టం. ఒక మంచి లవ్ స్టోరీ చేద్దామని ఎప్పటినుంచో అనుకుంటున్నాను. ఆదిత్య హాసన్ చెప్పిన ఈ కథ నచ్చి సినిమా చేశాము. ఒక రకంగా ఇది ప్రయోగమని చెప్పవచ్చు. కమర్షియల్ లెక్కలు వేసుకొని చేసిన సినిమా కాదిది, మనసుకి నచ్చి చేసిన ఇది. ప్రేక్షకుల స్పందన ఆనందాన్ని ఇచ్చింది. ముఖ్యంగా మహిళా ప్రేక్షకులు పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఇవ్వడం సంతోషంగా ఉంది. ఇంకా ఎవరైనా సినిమా చూడకపోతే చూడండి. ఎక్కడా బోర్ కొట్టదు. ఖచ్చితంగా మీకు సినిమా నచ్చుతుంది." అన్నారు.దర్శకుడు ఆదిత్య హాసన్ మాట్లాడుతూ.. "విదేశాల్లో చదువుకునే వారికి ఈ సినిమా కనెక్ట్ అవుతుంది. నేను నిజ జీవితంలో చూసిన సంఘటనల నుంచే ఈ కథ రాసుకున్నాను. సినిమాటిక్ గా వెళ్లకుండా నిజాయితీగా, సహజంగా కథ చెప్పాలనుకున్నాను. మా నమ్మకం నిజమైంది. సినిమా చూసిన వారిలో ఎక్కువమంది బాగుంది అంటున్నారు. ఎందరో నాకు పర్సనల్ గా మెసేజ్ చేసి సినిమా బాగుందని మెచ్చుకుంటున్నారు. 90ం, ఎపిక్ రెండు కథలూ నేను నిజ జీవితంలో చూసిన సంఘటనల నుంచే పుట్టాయి. అయితే 90ం ఫ్యామిలీ స్టోరీ అయితే, ఎపిక్ అనేది లవ్ స్టోరీ. అలాగే హీరో పాత్ర కూడా 90ం లో చిన్నోడిగా ఉన్నప్పుడు ఎక్స్ట్రావర్ట్ గా ఉంటే, ఎపిక్ లో పెద్దోడు అయ్యాక ఇంట్రావర్ట్ గా మారతాడు. ఆదిత్య, కదలి పాత్రలకు రాసుకోవడం కానీ, ఆ పేర్లు పెట్టడం కానీ.. కథకు తగ్గట్టుగా పెట్టడం జరిగింది. నా దృష్టిలో హీరోయిజం అంటే అమ్మాయి కోసం ఫైట్ చేయడమే కాదు. అమ్మాయి కోసం క్యూట్ పనులు చేయడం కూడా హీరోయిజమే. ఆ సహజత్వాన్నే ఎపిక్ లో చూపించాము." అన్నారు.

## స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ సమర్పణలో బాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ "హనుమాన్ అంశ్" ను ఈ నెల 18న తెలుగులో థియేట్రికల్ రిలీజ్ చేస్తున్న ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ

జన తెలంగాణ సినిమా



బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించి, రికార్డ్ స్థాయి వసూళ్లు అందుకుంటున్న "హనుమాన్ అంశ్" సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. ఆయన సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ ఈ చిత్రాన్ని ఈ నెల 18న తెలుగులో థియేట్రికల్ రిలీజ్ చేస్తోంది. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవిత చరిత్ర ఆధారంగా దర్శకుడు డా. విశాల్ చతుర్వేది "హనుమాన్ అంశ్" సినిమాను రూపొందించారు. రాగిని ఎస్, నమ్రత. జి. సింగ్, అనుప్రియ ఎ నగర్, డా.విశాల్ చతుర్వేది నిర్మించారు.

"హనుమాన్ అంశ్" సినిమాలో శోభిత్ శ్రీవాత్సవ, చందన్ ఆనంద్, పూర్ణిమ తివారి, విహాన్ షెగ్డే కీలక పాత్రల్లో నటించారు. గత నెల 7వ తేదీన బాలీవుడ్ లో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 150 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుండటం మరింతగా అంచనాలు పెంచుతోంది. తెలుగు ఆడియెన్స్ ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో తెలుగులో "హనుమాన్ అంశ్" సినిమా మంచి విజయం సాధిస్తుందనే ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.

## "ఎస్తర్ నోరోన్హా" గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు...దర్శక నిర్మాత.. "అభినంద" (బ్లూ రే సర్క్యూట్స్)

జన తెలంగాణ సినిమా



ప్రముఖ నటి ఎస్తర్ నోరోన్హా గారి పుట్టినరోజు సందర్భంగా దర్శక నిర్మాత అభినంద హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మరెన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించాలని మరియు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అభినంద దర్శకత్వ నిర్మాణంలో రూపొందుతున్న చిత్రాన్ని బ్లూ రే సర్క్యూట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. త్వరలో టైటిల్ ని ప్రకటించి ప్రచార చిత్రాలను విడుదల చేస్తాం అని తెలిపారు.

## అవును! 'ది ప్యారడైజ్' ట్రైలర్ లేదు.. స్పష్టం చేసిన నాని



'ది ప్యారడైజ్' (ఒష్ట్రవ ౹ాఘుతీఝుఎఅంవ) మూవీకి ట్రైలర్ లేదని ఆ చిత్ర కథానాయకుడు నాని (ఛీఝఅఱ) స్పష్టం చేశారు. విడుదల తేదీకి తక్కువ సమయం ఉండటంతో ట్రైలర్ ఇవ్వడం సాధ్యం కాదన్నారు. సెప్టెంబరు 24న మూవీ విడుదల కానున్న నేపథ్యంలో శుక్రవారం 'ది ప్యారడైజ్' టీమ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. కథానాయకుడు నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ కార్యక్రమంలో మాట్లాడారు.

**తప్పనిసరి పరిస్థితుల్లో నిర్ణయం..**

"ది ప్యారడైజ్'కు ట్రైలర్ లేదు. ఎందుకంటే నాణ్యతతో కూడిన సినిమాను ప్రేక్షకులకు అందించడానికి చాలా టీమ్‌లు పనిచేస్తున్నాయి. మీకు ఇస్తే అదిరిపోయే ట్రైలర్ ఇవ్వాలి. అది కావాలంటే, నాలుగైదు రోజులు శ్రీకాంత్, అనిరుధ్ అందరూ దానిపై పనిచేయాలి. విడుదలకు తక్కువ సమయం ఉన్న పరిస్థితుల్లో మాకు సినిమానే ముఖ్యం. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నాం"

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775